జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 4 ఫిబ్రవరి 2026 | సంపుటి : 1 | సంచిక : 36 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# హోరెత్తనున్న ప్రచారం

- నేటి నుంచి రంగంలోకి ఉద్దండులు
- మిర్యాలగూడ సమీపంలో సీఎం రేవంత్‌రెడ్డి సభ
- మహబూబ్‌నగర్‌కు భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- పార్టీ గుర్తుపై జరుగుతున్న ఎన్నికలు కావడంతో అన్ని పార్టీలు ఆధిపత్యం కోసం ప్రయత్నం
- ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న పార్టీలు అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధం




హైదరాబాద్

నగరపాలక, పురపాలక సంస్థల ఎన్నికల ప్రచారం బుధవారం నుంచి ఉధృతం కానుంది. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో 'పుర' పోరు వేడెక్కనుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న పార్టీలు అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధమయ్యాయి. పార్టీ గుర్తుపై జరుగుతున్న ఎన్నికలు కావడంతో అన్ని పార్టీలు ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. అగ్రనేతలు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం నుంచి ఐదు రోజుల పాటు బహిరంగ సభల్లో పాల్గొననున్నా, అవి ఎన్నికలు

- మిగతా 2లో



# లోక్‌సభలో అదే రగడ

- 8 మంది విపక్ష సభ్యుల సస్పెన్షన్
- సమావేశాలు ముగిసేదాకా వేటు
- నరవణ పుస్తకంపై కొనసాగిన వివాదం
- దానిపై మాట్లాడనివ్వాలన్న రాహుల్
- పోడియంపైకెక్కి సభ్యుల నిరసనలు
- కాగితాలు చించి స్పీకర్‌పైకి విసిరివేత

5



# పార్లుదండాలు పెట్టినా సీఎంను క్షమించరు

రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఎక్కడ?

రేవంత్ ముఖం చాటేయడం నిస్సిగ్గు చర్య

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు అని ఇచ్చిన మరో గ్యారంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన సీఎంను చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యోగాలు ఇస్తామని అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్.. తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే

- మిగతా 2లో

# విద్యార్థులకు సరిపడా టీచర్లు!

- హేతుబద్ధీకరణ వైపు ప్రభుత్వం అడుగులు
- వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి
- 8 వేల స్కూళ్లలో 16 వేల మంది టీచర్లు అదనం
- యూడైస్ లెక్కతో ముందుకెళ్తున్న విద్యాశాఖ
- స్కూళ్ల మూత, విలీనంపై ముమ్మర కసరత్తు!





# సీఈసీని అభిశంసించాలి

- తీర్మానం ప్రవేశపెడితే మేము మద్దతిస్తాం
- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వెల్లడి
- ఓట్లు తొలగిస్తే బాధితులు ఎక్కడికెళ్లాలి?
- ఎన్నికల సంఘాన్ని వాడుకోకుండా తమతో ముఖాముఖి తలపడాలి

5

# నిబంధనలు పాటించాల్సిందే



- వాట్సాప్, మెటాలకు సుప్రీంకోర్టు హితవు
- భారత రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలి
- భారత ప్రజల గోప్యతా (ప్రైవసీ) హక్కును కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాము రాజీపడేది లేదు
- దేశంలోని కోట్లాది పేద, నిరక్షరాస్య ప్రజలకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా

5



# మౌనంగానే మెడలు వంచి!

- అమెరికాతో వాణిజ్య ఒప్పందం వెనక...
- ఫలించిన మోదీ వేచి చూసే ఎత్తుగడ
- ఇతర దేశాలతో వరుసగా ఒప్పందాలు
- దాంతో ట్రంప్‌పై పెరిగిన ఒత్తిడి
- ఈయూభారత్ ఒప్పందంతో బెంబేలు
- దిగొచ్చిన అమెరికా అధ్యక్షుడు

# 90 శాతానికి పైగా మనవే..

- కాంగ్రెస్‌కే అనుకూలమని సర్వేలు చెబుతున్నాయి..
- మిగిలిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లూ గెలవాల్సిందే
- వచ్చే 10 రోజులు కీలకం.. విస్తృత ప్రచారం చేయాలి
- ఎన్నికల ప్రచారంలో మంత్రులందరూ పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలి
- గెలుపు బాధ్యత పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జులదే
- మంత్రులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న అన్ని పురపాలికలు, నగరపాలికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 90 శాతానికి పైగా మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతోందని, మిగిలిన స్థానాల్లోనూ కచ్చితంగా గెలిచేలా కృషిచేయాలని తెలిపారు. వచ్చే పది రోజులు అత్యంత కీలకమని, ఎన్నికల ప్రచారంలో మంత్రులందరూ పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలని సూచించారు. జూబ్లీహిల్స్ క్యాంప్ కార్యాలయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డిలతో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. జిల్లాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రుల నుంచి క్షేత్రస్థాయి పరిస్థితులను సీఎం తెలుసుకున్నారు. పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో రాజకీయ పరిణామాలు, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై సుమారు రెండు గంటల పాటు చర్చించారు. నియోజకవర్గాల వారీగా మంత్రులతో సమీక్షించారు. ఏయే పురపాలికల్లో పార్టీ బలంగా ఉంది?

- మిగతా 2లో

# హోరెత్తనున్న ప్రచారం

-మొదటిపేజీ తరువాయి


జరగని గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి. భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బుధవారం మహబూబ్‌నగర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 8న నిర్మల్ రానున్నారు. భారాస మాత్రం ఆయా జిల్లాల్లోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలకే ప్రచార బాధ్యతల్ని పూర్తిగా అప్పగించింది. పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులు పర్యవేక్షించే అవకాశం ఉంది.

**కాంగ్రెస్...**

2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారాస అత్యధిక స్థానాలు గెల్చుకోగా.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అన్ని కార్పొరేషన్లు, అత్యధిక పురపాలక సంఘాలను దక్కించుకోవడానికి గట్టి ప్రయత్నం చేస్తోంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించింది. నోటిఫికేషన్ రాకముందు నుంచే మంత్రులతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నగరపాలక, పురపాలక సంస్థల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంత్రులకు ఇప్పటికే దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి.. ఇన్‌ఛార్జి మంత్రుల పనితీరుకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉంటాయని పేర్కొన్నట్లు తెలిసింది. దాంతో తమ నియోజకవర్గాల్లోని నగరపాలక, పురపాలక సంఘాలతోపాటు ఇన్‌ఛార్జులుగా ఉన్న చోట గెలిపించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రచారానికి ఏర్పాట్లు చేసుకొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలు జరిగే నగరపాలక, పురపాలక సంస్థల్లో కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఐదు రోజులపాటు రోజుకో సభలో పాల్గొనే అవకాశం ఉంది. బుధవారం మిర్యాలగూడకు సమీపంలోని గూడూరు గ్రామంలో జరిగే కార్యక్రమాలు, సభల్లో పాల్గొంటారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన, వచ్చే మూడేళ్లలో చేపట్టే కార్యక్రమాలు, అలాగే అభివృద్ధి పనులకు కేంద్రం నిధులివ్వకపోవడం, భారాస ప్రభుత్వ వైఫల్యాలపై ఎక్కువగా ప్రచారం చేయనుంది.

**భాజపా...**

లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు గెలుచుకొన్న భాజపా, ప్రస్తుతం జరిగే అర్బన్ ఎన్నికల్లో మంచి




ఫలితాలు సాధించాలన్న ప్రయత్నాల్లో ఉంది. ఏడు నగరపాలక సంస్థలకు ఎన్నికలు జరుగుతుండగా, ఇందులో మూడు చోట్ల భాజపా ఎంపీలున్నారు. నిజామాబాద్‌లో ఎంపీతో పాటు ఎమ్మెల్యే కూడా ఉండగా, కరీంనగర్ నుంచి కేంద్రమంత్రి బండి సంజయ్, మహబూబ్‌నగర్ నుంచి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మూడింటిపై భాజపా పూర్తిగా దృష్టి కేంద్రీకరించగా, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బుధవారం మహబూబ్‌నగర్ సభలో పాల్గొననున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ లక్ష్మణ్ తదితరులతోపాటు కేంద్రం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. కరీంనగర్‌పై బండి సంజయ్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారు. బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై భాజపా ఛార్జిషీటు కూడా విడుదల చేసింది. అయితే పురపాలక సంఘాల్లో మాత్రం కొన్ని జిల్లాల్లోనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించే అవకాశాలున్నాయి. భారాస ఓటు బ్యాంకుకు గండి కొట్టేందుకు భాజపా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది.

**భారాస...?**

రెండేళ్లలో కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని, కేంద్రంలోని భాజపా ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయలేదని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భారాస వ్యూహరచన చేసింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని బాకీ కార్డు పేరుతో ఇంటింటికి ప్రచారం చేయాలని నిర్ణయించింది. నగరపాలక, పురపాలక సంఘాల వారీగా నియమించిన ఇన్‌ఛార్జులు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొననున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, శాసనసభలో పార్టీ ఉప నాయకుడు హరీశ్‌రావు వ్యూహ రచనతోపాటు ఎన్నికల బాధ్యులుగా ఉన్న వారికి దిశా నిర్దేశం చేయడం ద్వారా ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలనే ప్రయత్నాల్లో పార్టీ ఉంది. ఈ ఇద్దరి నాయకుల ప్రచార కార్యక్రమాలపై ఇంతవరకు స్పష్టత రాకపోగా, వారు ప్రాతినిధ్యం వహించే జిల్లాల్లో మాత్రం పాల్గొని మిగిలిన ప్రాంతాలకు ప్రచారం, ఎత్తుగడలపై వ్యూహరచన చేస్తారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై వ్యతిరేకత ఉందని, పదేళ్ల భారాస పాలనలో చేపట్టిన పనులను ప్రజలు గుర్తు చేసుకొం టారని, ఈ ప్రభావం ఫలితాలపై ఉంటుందని నాయకులు విశ్లేషిస్తున్నారు.

# విద్యార్థులకు సరిపడా టీచర్లు!

హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల హేతుబద్ధీకరణకు విద్యాశాఖ కసరత్తు మొదలు పెట్టింది. ఇందుకోసం యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) లెక్కలను ప్రామాణికంగా తీసుకుంటోంది. హేతుబద్ధీకరణకు ఇటీవల ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో పాఠశాల విద్య అధికారులు అవసరమైన డేటాను తెప్పించుకుంటున్నారు. ఈ ఏడాది జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి హేతుబద్ధీకరణ పూర్తి చేయాలని నిర్ణయించారు. వాస్తవానికి 2021లోనే దీనిపై ప్రభుత్వం జీవో విడుదల చేసింది. అయితే కరోనా సమయం కావడంతో కార్యాచరణకు నోచుకోలేదు. ఆ తర్వాత వివిధ కారణాల వల్ల ముందుకెళ్ళలేకపోయారు. విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట తక్కువ మంది టీచర్లు ఉన్నారు. తక్కువ మంది విద్యార్థులున్న చోట ఎక్కువ మంది టీచర్లు ఉన్నారు. హేతుబద్ధీకరణతో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్లను కేటాయించడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

8 వేల స్కూళ్ళల్లో 16 వేల టీచర్లు అదనం

రాష్ట్రవ్యాప్తంగా 24,224 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో16,455 ప్రాథమిక పాఠశాలలు, 3,097 ప్రాథమికోన్నత పాఠశాలలు, 4,672 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యూడైస్ లెక్కల ప్రకారం 8 వేల పాఠశాలల్లో 16 వేల మంది టీచర్లు అదనంగా ఉన్నారు.

మరోవైపు దాదాపు 3 వేల స్కూళ్ళలో 4 వేల మంది టీచర్ల కొరత ఉంది. 50 కన్నా తక్కువ విద్యార్థులున్న హైస్కూళ్ళు వెయ్యి వరకూ ఉన్నాయి. 10 మంది విద్యార్థుల కన్నా తక్కువ ఉన్న ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూళ్ళు వెయ్యి వరకూ ఉన్నాయి. 19 లోపు విద్యార్థులున్న ఇదే కేటగిరీ స్కూళ్ళు 5,500 వరకూ



ఉన్నాయి.

**మూసేయడయా? కలిపేయడమా?**

ప్రభుత్వం 2021లో ఇచ్చి న జీవో ప్రకారం ప్రాథమిక స్కూళ్ళల్లో 19 లోపు విద్యార్థులుంటే ఒక టీచర్‌ను ఇవ్వాలి. 60 మంది విద్యార్థులుంటే ఇద్దరిని ఇవ్వాలి. ఆ తర్వాత ప్రతి 30 మందికి ఒక టీచర్ ఉండాలి. ఉన్నత పాఠశాలల్లో ప్రతి సబ్జెక్టుకు ఒకరు చొప్పున 9 మంది టీచర్లను కేటాయించాలి. ప్రతి సెక్షన్‌లోనూ 40 మంది విద్యార్థులుండాలి.

సెక్షన్లు పెరిగితే టీచర్ల సంఖ్య పెంచాలి. ఈ లెక్కన విద్యార్థులు తక్కువగా ఉన్న స్కూళ్ళను ఏం చేస్తారనే దానిపై స్పష్టత లేదు. ఆ స్కూళ్లను మూసివేస్తారా? దగ్గర్లో ఉన్న పాఠశాలల్లో కలిపి వేస్తారా? అనేది తేలాల్సి ఉంది. స్కూల్ మూసివేస్తే స్థానికంగా వ్యతిరేకత వచ్చే వీలుంది. మరోవైపు సమీపంలో మరో స్కూలుకు వెళ్ళాలంటే సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాలి. ఇదే క్రమంలో టీచర్లను హేతుబద్ధీకరణ కింద బదిలీ చేయాల్సి ఉంటుంది. సమీపంలో ఉన్న స్కూల్‌లోకి బదిలీ చేసే పక్షంలో ఆ టీచర్ చెప్పే సబ్జెక్టు పోస్టు అక్కడ ఖాళీగా ఉండాలి. లేదంటే దూర ప్రాంతానికి బదిలీ చేస్తారు. అప్పుడు టీచర్ల నుంచి వ్యతిరేకతకు ఆస్కారం ఉంటుంది.

## నేడు రాష్ట్రానికి నితిన్ నబీన్

హైదరాబాద్

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన నితిన్ నబీన్ మిశ్రా తొలిసారి తెలంగాణ పర్యటనకు వస్తున్నారు. బుధవారం మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ కాలేజ్ మైదానంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, పరిసర ప్రాంతాల కార్యకర్తల సమ్మేళనాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన లైవ్ స్ట్రీమింగ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు ఈ ప్రసంగాన్ని వీక్షించనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు తెలిపారు. అనంతరం బహిరంగ సభ ఉంటుంది. కాగా సమ్మేళనం బూత్ స్థాయి కార్యకర్తలు, మున్సిపల్ నాయకులు, పార్టీ కార్యకర్తలకు నూతన ఉత్సాహం, ప్రేరణనిచ్చేదిగా నిలుస్తుందని రాష్ట్ర పార్టీ నాయకత్వం విశ్వసిస్తోంది.

**కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపేలా..**

నితిన్ నబీన్ పర్యటన తెలంగాణ బీజేపీకి ఓ కీలక మైలురాయిగా నిలవనుందని రాంచందర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో జరుగుతున్న ఈ పర్యటన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని, సంస్థాగత సంకల్పాన్ని బలోపేతం చేసి, ప్రజలతో పార్టీ అనుబంధాన్ని మరింత పటిష్టం చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇదీ నితిన్ నబీన్ షెడ్యూల్..

' మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు ' రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు స్వాగతం పలుకుతారు. సంప్రదాయబద్ధంగా ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## 90 శాతానికి పైగా మనవే..

-మొదటిపేజీ తరువాయి

ఎక్కడెక్కడ బలహీనంగా ఉంది? ఎక్కడ భారాస, భాజపాల నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశాలున్నాయి? తదితర అంశాల వారీగా ముఖ్యమంత్రి చర్చించారు. సర్వేల్లో వెనుకబడిన మున్సిపాలిటీల్లో పరిస్థితులను ముఖ్యమంత్రి విశ్లేషించారు. ఎప్పటికప్పుడు ఇన్‌ఛార్జి మంత్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రోజువారీగా నివేదికలను తనకు అందజేయాలని ఆదేశించారు.

**గెలుపు బాధ్యత పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జులదే**

"మున్సిపాలిటీల వారీగా పార్టీ నిర్వహించిన అంతర్గత సర్వేలు కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకూలంగా ఉన్నాయి. భారీ ఆధిక్యం వస్తుందని సర్వేలు చెబుతున్నాయి. దాదాపు 90 శాతానికి పైగా ఓటర్లు కాంగ్రెస్ పార్టీపై, రాష్ట్ర ప్రభుత్వంపై సానుకూలంగా ఉన్నారని తేలింది. అత్యధిక మున్సిపాలిటీలు, నగరపాలికల్లో భారాస, భాజపాలు మనకు దరిదాపుల్లో లేవు. కొన్ని పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో మనం పుంజుకోవాల్సిన అవసరముంది. వీటిలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచి తీరాలి. ఎక్కడెక్కడ లోపాలున్నాయో సరిదిద్దుకుంటూ పక్కా వ్యూహంతో ముందుకెళ్లాలి. మంత్రులందరూ పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాలి. చిన్న అవకాశాన్ని కూడా జారవిడవద్దు. ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్లాలి. సమన్వయంతో, సమష్టిగా ముందుకెళ్లాలి. అసంతృప్త నేతలను బుజ్జగించాలి. ఓట్లు చీలకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక నాయకులదే. పాత-కొత్త నేతలను సమన్వయం చేసుకోవాలి. గెలుపు బాధ్యత ఆయా పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జులదే.

**ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కొనేలా..**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలి. బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును ఎండగట్టాలి. ఎనిమిది మంది భాజపా ఎంపీలుండి.. వారిలో ఇద్దరు కేంద్ర మంత్రులైనా.. తెలంగాణ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైన తీరును ఓటర్లకు తెలియజేయాలి. భారాస ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను, ఆర్థిక విధ్వంసాన్ని విడమర్చి చెప్పాలి. భారాస, భాజపాలు మన ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి. పోలింగ్ తేదీ వరకూ మంత్రులందరూ సీరియస్‌గా క్షేత్రస్థాయి ప్రచారంలో పాల్గొనాలి. నియోజకవర్గాల్లోనే ఉండి ఎప్పటికప్పుడు రాజకీయ పరిణామాలను పర్యవేక్షిస్తుండాలి. ఏమైనా సమస్యలుంటే ఎప్పటికప్పుడు పీసీసీ చీఫ్, వార్‌రూమ్ దృష్టికి తీసుకెళ్లాలి. అన్ని వార్డుల్లోనూ ఇంటింటికీ విస్తృత ప్రచారం చేయాలి. మన ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, ఉద్యోగాల భర్తీ, అభివృద్ధి పనులు.. తదితర అంశాలను బలంగా తీసుకెళ్లాలి. మనకు ఓటర్లు అనుకూలంగా ఉన్నారు. వారిని పోలింగ్ బూత్ వరకూ తీసుకొచ్చే వరకూ అప్రమత్తంగా ఉండాలి" అంటూ మంత్రుల సమావేశంలో సీఎం దిశానిర్దేశం చేశారు.

**ఈ ఎన్నికల్లో మాకు పోటీ లేదు: మహేశ్‌కుమార్‌గౌడ్**

పురపాలిక, నగరపాలిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీయే లేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సీఎంతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "మున్సిపాలిటీ ఎన్నికలపై చర్చించాం. 90 శాతం స్థానాలు కచ్చితంగా గెలుస్తాం. అన్నిచోట్లా విజయం సాధించడంపై దృష్టి పెడతాం. మంత్రులంతా జిల్లాల్లో ఉండాలని సీఎం సూచించారు. మాకు రెబెల్స్ బెడద లేదు. అంతటా వారు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. జగిత్యాల విషయంలో పరిశీలిస్తున్నాం. సమస్య రేపటితో ముగుస్తుంది. ఏ పార్టీతోనూ మాకు పొత్తులేదు. డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌లు జిల్లాల్లో ఉండడం వల్ల ఈ సమావేశానికి రాలేకపోయారు. వారితో సీఎం ఫోన్‌లో మాట్లాడారు" అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## పొర్లుదండాలు పెట్టినా సీఎంను క్షమించరు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేదన్నారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు ని యామక పత్రాలు ఇచ్చి ఫొటోలకు పోజులు కొట్టిన సీఎం, ఆ తరువాత మొత్తానికే చేతులె త్తేయడంతోనే తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని కాంగ్రెస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఎండగట్టారు. ఈ మేరకు కేటీఆర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై పనిగట్టుకుని రేవంత్ చల్లిన బురద అంతా అబద్ధాలతో అందలం ఎక్కడానికేనని అందరికీ అర్థమైపోయిందని, పట్టుమని పదివేల కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వని చేతకాని దద్దమ్మ పాలన చూసి నిరుద్యోగులు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.ల తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కున వేలేసుకుని క్షమాపణలు చెప్పినా, పొర్లుదండాలు పెట్టినా క్షమించే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులకు, విద్యార్థులకు చేస్తున్న ఈ ద్రోహంపై వెంటాడుతామన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారన్నారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు 2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ దిక్కులేకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారన్నారు. మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి పేరిట చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్ నగర్ చౌరస్తా వరకూ ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు.

**రెండేళ్లలోనే కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత: కేటీఆర్**

**పురపోరులో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి**

బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం ఉంది

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే ప్రజల్లో ఆ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు బీఆర్ఎస్ భారీ విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మున్సిపల్ కోఆర్డినేటరు, జిల్లా అధ్యక్షులతో మంగళవారం కేటీఆర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల ప్రచార వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు.

**కాంగ్రెస్ మోసాలను జనం గమనిస్తున్నారు**

'కాంగ్రెస్ మోసాలను ప్రజలు గమనిస్తుండటంతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం ఉంది. రాబోయే వారం రోజుల పాటు పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కష్టపడితే భారీ మెజారిటీతో విజయం సాధిస్తాం. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ముందు ప్రతిపక్షాలు నిలవలేకపోయాయి. ఎన్నికల వ్యూహంలో సమన్వయం అత్యంత కీలకం. చాలా చోట్ల పార్టీ విజ్ఞప్తిని మన్నించి తమ నామినేషన్లను ఉపసంహరించుకున్న రెబెల్ అభ్యర్థులను సాదరంగా ఆహ్వానించి ప్రచారంలో భాగస్వాములను చేయాలి. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి త్యాగం చేసిన ప్రతి నాయకుడి ఇంటికి అభ్యర్థులు స్వయంగా వెళ్లి, వారికి తగిన గౌరవం ఇవ్వాలి. క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపాలి'అని కేటీఆర్ సూచించారు.

**గెలుపు గుర్రాల కోసం కార్యాచరణ**

'ఎన్నికల్లో అత్యంత కీలకమైన ప్రచారంపై దృష్టి సారించి ప్రతీ క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రులు తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో విజయావకాశాలను అంచనా వేయాలి. గెలుపు గుర్రాలను గట్టెక్కించేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలి. అభ్యర్థుల గెలుపునకు ప్రాధాన్యత ఇస్తూ పోలింగ్ రోజున ఓటింగ్ శాతం పెంచడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పార్టీ కోఆర్డినేటర్లు తమకు కేటాయించిన మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉండాలి'అని కేటీఆర్ ఆదేశించారు.

# లోక్‌సభలో అదే రగడ



న్యూఢిల్లీ

లోక్‌సభలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఆర్మీ మాజీ చీఫ్ ఎం.ఎం.నరవణె పుస్తకం ఉదంతంపై సోమవారం సభలో రేగిన వివాదం మంగళవారం కూడా కొనసాగింది. దానిపై తనను మాట్లాడనివ్వాలంటూ విపక్ష నేత రాహుల్‌గాంధీ పట్టుబట్టారు. అందుకు సభాపతి అనుమతించకపోవడంతో కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్ష సభ్యులు నిరసనలకు దిగారు. నినాదాలతో సభను హోరెత్తించారు. కాగితాలను చించి స్పీకర్ కేసి విసిరారు. పోడియంపైకి ఎక్కేందుకు ప్రయత్నించారు. ఈ ఉదంతం చివరికి ఎనిమిది మంది విపక్ష సభ్యుల సస్పెన్షన్‌కు దారితీసింది.

**ఉదయం నుంచే...**

మంగళవారం ఉదయం సభ ప్రారంభం కాగా నే రాహుల్‌గాంధీ మాట్లాడారు. 2020 నాటి భారత్, చైనా ఘర్షణకు సంబంధించి నాటి ఆర్మీ చీఫ్ నరవణె తన పుస్తకంలో పేర్కొన్న అంశాలకు సంబంధించి ఓ మేగజైన్లో వచ్చిన వ్యాసాన్ని సోమవారం ఆయన సభలో ఉటంకించడం, అందుకు స్పీకర్ బిర్లా అభ్యంతరం తెలపడం తెలిసిందే. స్పీకర్ సూచించిన మేరకు సదరు వ్యాసాన్ని తాను ధ్రువీకరిస్తున్నట్టు మంగళవారం రాహుల్ సభలో ప్రకటించారు. ఈ మేరకు దానిపై తాను సంతకం చేసిన కాపీని సమర్పించారు. దాన్ని పరిశీలించాక స్పందిస్తానని సభాపతి స్థానంలో ఉన్న ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. అయినా నరవణె అంశంపై మాట్లాడేందుకు రాహుల్ తిరిగి ప్రయత్నించారు. దాంతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు అభ్యంతరం తెలిపారు. స్పీకర్ ఒకసారి రూలింగ్ ఇచ్చాక అదే అంశాన్ని పదేపదే లేవనెత్తకుండా అక్కడితో వదిలేయాలని సూచించారు. తాను విపక్ష నేతనని, మాట్లాడేందుకు అనుమతి కోరాల్సిన అవసరం లేదని రాహుల్ బదులిచ్చారు. మేగజైన్‌లోని అంశంపై మాట్లాడి తీరతానని పట్టుబట్టారు. ప్యానెల్ స్పీకర్ మాత్రం ఇతర విపక్ష సభ్యులను మాట్లాడాల్సిందిగా కోరారు. కానీ వరుసగా ముగ్గురు సభ్యులు మాట్లాడేందుకు నిరాకరించారు. తద్వారా రాహుల్‌కు సంఘీభావం ప్రకటించారు. దాంతో ఎన్డీఏ భాగస్వామి టీడీపీకి చెందిన హరీశ్ బాలయోగిని మాట్లాడాల్సిందిగా ప్యానెల్ స్పీకర్ కోరారు.

ఆయన మాట్లాడుతుండగా విపక్ష సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దాంతో సభ పదేపదే వాయిదా పడింది. అయినా పరిస్థితి అదుపులోకి రాకపోగా విపక్ష సభ్యులు కాగితాలు చించి స్పీకర్ కేసి విసిరారు. పోడియంపైకి, లోక్‌సభ సెక్రెటరీ జనరల్ టేబుల్‌పైకి ఎక్కేందుకు ప్రయత్నించారు. దాంతో తీవ్ర గందరగోళం నడుమ సభ మరోసారి వాయిదా పడింది. మధ్యాహ్నం మూడింటికి సభ తిరిగి సమావేశం కాగానే సభాపతి స్థానంలో ఉన్న దిలీప్ సైకియా నేరుగా ఎనిమిది మంది విపక్ష సభ్యులు గుర్జీత్‌సింగ్ ఔజ్లా, హబీ ఈడెన్, సి.కిరణ్‌కుమార్‌రెడ్డి, అమరీందర్‌సింగ్ రజా వారింగ్, మాణిక్కం ఠాగూర్, ప్రశాంత్ పడోలే, డీన్ కురియకోసే (కాంగ్రెస్), ఎస్.వెంకటేశన్ (సీపీ ఎం) పేర్లు చదివి విన్పించారు.

వారిని సస్పెండ్ చేయాల్సిందిగా రిజిజు తీర్మానం ప్రవేశపెట్టారు. సభ్యులు సభ పట్ల, సభాపతి అధికారాల పట్ల అమర్యాదగా ప్రవర్తించారని ఆక్షేపించారు. తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. 8 మంది సభ్యులను ఏప్రిల్ 2న బడ్జెట్ సమావేశాలు ముగిసేదాకా సస్పెండ్ చేస్తున్నట్టు సభాపతి ప్రకటించారు. విపక్ష ఎంపీలు రాహుల్ నేతృత్వంలో పార్లమెంటు ఆవరణలో ధర్నాకు దిగారు.

**ప్రజాస్వామ్యానికి తీరని మచ్చ**

**స్పీకర్ ఓం బిర్లాకు రాహుల్ లేఖ**

జాతీయ భద్రతకు సంబంధించిన అంశంపై విపక్ష నేతను లోక్‌సభలో మాట్లాడకుండా అడ్డుకోవ డం ప్రజాస్వామ్యానికే తీరని మచ్చ అని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. సభాపతి స్థానంలో ఉన్నవారు సోమ, మంగళవారాల్లో తనతో ప్రవర్తించిన తీరును తీవ్రంగా నిరసిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఆయన లేఖ రాశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవడం దేశ చరిత్రలో ఇదే తొలిసారని రాహుల్ అన్నారు. "కేంద్ర ప్రభుత్వ సూచన మేరకే స్పీకర్ నన్ను మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నారు. ఇలా జరగడం మన పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి!" అంటూ మండిపడ్డారు.

# మౌనంగానే మెడలు వంచి!

అసలే అతను డొనాల్డ్ ట్రంప్. శత్రువులా, మిత్రులా అన్న తేడా కూడా లేకుండా అన్ని దేశాలనూ హడలెత్తిస్తూ వస్తున్న వ్యక్తి! కఠిన పదజాలంతో కూడిన బెదిరింపులతో, ఎడాపెడా టారిఫ్‌ల బాదుడుతో వణుకు పుట్టించడాన్నే తన నైజంగా మార్చుకున్నారు. రెండోసారి అధికారం చేపట్టింది మొదలు, ఈ ఏడాది కాలంలో ప్రపంచ దేశాలకు ఒకరకంగా పీడకలలా పరిణమించారు. చివరికి దక్షిణ కొరియా, బ్రిటన్ వంటి అతి సన్నిహిత మిత్ర దేశాలు కూడా ట్రంప్ బెదిరింపులకు జడిసి ఆయన డిమాండ్లకు అనుగుణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలకు తలొగ్గాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ విషయంలో మాత్రం ట్రంప్ హఠాత్తుగా దిగొచ్చిన తీరు ప్రపంచ దేశాలను విస్మయానికి గురి చేస్తోంది. భారత్‌పై 50 శాతం టారిఫ్‌లను ఏకంగా 18 శాతానికి తగ్గిస్తున్నట్టు సోమవారం ట్రంప్ ప్రకటించడం తెలిసిందే. దీన్ని భారత్ సాధించిన ఘన విజయంగా పరిగణిస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయంలో తొలినుంచీ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ట్రంప్ బెదిరింపులకు తలొగ్గకుండా, మాటల యుద్ధానికి బదులివ్వకుండా సంయమనం పాటిస్తూనే చివరికి మౌనంగానే ఆయన మెడలు వంచారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమ వుతోంది.

బెదిరింపులనే తిరుగులేని ఆయుధంగా చేసుకుంటూ గత ఏడాది కాలంలో ట్రంప్ చెలరేగి పోయారు. దేశాధినేతలంతా తాను చెప్పినట్టు వినాలన్న ఒంటెత్తు పోకడ ప్రదర్శించారు. చివరికి నోబెల్ శాంతి పురస్కారానికి తాను అర్హుడినంటూ ప్రకటనలు చేయాల్సిందిగా వారిని ఒత్తిడి చేసే స్థాయికీ వెళ్లారు! పాక్ లాంటి పలు దేశాల అధినేతలు అందుకు తలొగ్గారు కూడా. కానీ మోదీ నుంచి మాత్రం మౌనమే సమాధానమైంది. దాంతో ట్రంప్ ఇగో దెబ్బ తిన్నది కూడా. మోదీ వ్యక్తిగతంగా ఫోన్ చేయనందుకే భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఖరారు కాలేదని అమెరికా వాణిజ్య మంత్రి లుట్నిక్ బాహాటంగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు అద్దం పట్టాయి. ప్రధాని మాత్రం వీటిని పట్టించుకోలేదు. అంతేగాక ట్రంప్ బెదిరింపుల ఉచ్చులో పడకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఒప్పందం విషయమై ట్రంప్ నాలుగుసార్లు స్వయంగా ఫోన్ కాల్స్ చేసినా పట్టించుకోలేదు. ఆయన కారాలు, మిరియాలు నూరుతున్నా లక్ష్యపెట్టకుండా బ్రిటన్, న్యూజిలాండ్, అనంతరం ఒమన్‌లతో లాభదాయక రీతిలో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నారు. తద్వారా స్వతహాగా వ్యాపారి అయిన ట్రంప్‌నే మించిపోయే స్థాయిలో మోదీ వ్యాపార దక్షత ప్రదర్శించారు. ఈ చర్యతో ఆయనను పునరాలోచనలో పడేశారు. ఇక గత నెలలో యూరోపియన్ యూనియన్‌తో అతి కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని భారత్ ఖరారు చేసుకుంది. ప్రపంచ చరిత్రలోనే అత్యంత భారీదని కొనియాడుతున్న ఈ డీల్ భారత్‌పై దూకుడు విషయంలో ట్రంప్‌కు గట్టిగా బ్రేకులు వేసిందని చెబుతున్నారు.

27 దేశాల కూటమి అయిన ఈయూతో కుదిరిన ఈ ఒప్పందం అంతర్జాతీయ వేదికపై భారత స్థాయిని మరింత పెంచింది. ట్రంప్ చపలచిత్తం పుణ్యమా అని ఇతర దేశాల దృష్టిలో అమెరికా శరవేగంగా విశ్వసనీయతను కోల్పోతూ వస్తోంది. అందుకు విరుద్ధంగా భారత్ మాత్రం అత్యంత నమ్మదగ్గ భాగస్వామ్య దేశంగా తన ప్రతిష్టను పెంచుకుంటూ వచ్చింది. పైగా ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటైన భారత్‌ను ఏ దేశమూ ఇప్పుడు తేలిగ్గా తీసుకునే పరిస్థితి లేదు. ఇందుకు అమెరికా కూడా మినహాయింపు కాదు. అందుకే వ్యవసాయ, పాడి తదితర కీలక రంగాలను అమెరికా పరిశ్రమలకు బాహాటంగా తెరిచేందుకు కరాఖండిగా నిరాకరించి కూడా ఒప్పందానికి ట్రంప్‌ను భారత్ ఒప్పించగలిగింది! అదే సమయంలో ట్రంప్ ఎంతగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ప్రతి వ్యాఖ్యలకు దిగకుండా మోదీ పరిణతి ప్రదర్శించారు.

**చైనాతో స్నేహ గీతం**

ట్రంప్ దూకుడుకు చెక్ పెట్టే చర్యల్లో భాగంగా వ్యూహాత్మకంగా చైనాకు దగ్గరయ్యేందుకు కూడా భారత్ వెనకాడలేదు. గతేడాది షాంఘై సహకార సమాఖ్య భేటీకి హాజరయ్యేందుకు ఏడేళ్ల అనంతరం మోదీ చైనాలో పర్యటించారు! ఆ సందర్భంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కలిసి ఫొటోలకు పోజులిచ్చారు. అవి సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. చివరికి ట్రంప్ కూడా వాటిపై చిర్రుబుర్రులాడారు. భారత్, రష్యాలను అమెరికా చివరికి చైనాకు కోల్పోయిందంటూ నిట్టూర్చారు! ఆ తర్వాత రెండు నెలలకే పుతిన్‌కు ఢిల్లీలో మోదీ రాచమర్యాదలు చేశారు.

రష్యాతో పలు ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నారు. ఇలా పలు అగ్ర రాజ్యాలతో భారత్ వ్యూహాత్మకంగా ద్వైపాక్షిక బంధాలను బలోపేతం చేసుకుంటున్న వైనం కూడా ట్రంప్‌ను పునరాలోచనలో పడేసింది. భారత్ అక్కడితోనే ఆగలేదు. ట్రంప్ టారిఫ్‌లకు ప్రతీకా రంగా తాను కూడా అమెరికాపై సుంకాలు బాదింది! అమెరికా నుంచి దిగుమతయ్యే పప్పులు, తృణధాన్యాలపై ఏకంగా 30 శాతం టారిఫ్‌లు విధించింది. ట్రంప్‌లా గొంతెత్తి ప్రకటనలు చేయకుండా మౌనంగానే గత నవంబర్ నుంచే వాటిని వసూలు చేయడం కూడా ప్రారంభించింది.

**'ఒప్పందం'పై మోదీ మౌనం**

భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిపోయిందని ట్రంప్ ప్రకటించినా, దానిపై మోదీ మాత్రం సూటిగా స్పందించకపోవడం విశేషం. అంతేగాక రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పూర్తిగా నిలిపేసేందుకు భారత్ ఒప్పుకుందని, అమెరికా నుంచి దిగుమతులను ఏకంగా 500 బిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లనుందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపైనా మోదీ మౌనమే వహించారు. కేవలం టారిఫ్‌ల తగ్గింపుకు హర్షం వ్యక్తం చేయడానికే తన స్పందనను పరిమితం చేయడం గమనార్హం.

**'గోర్' ఫ్యాక్టర్**

సెర్గియో గోర్. భారత్‌లో అమెరికా నూతన రాయబారి. భారత్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందం, టారిఫ్‌ల తగ్గింపు వెనక ఆయన పాత్ర కీలకంగా నిలిచింది. ఇరు దేశాల సంబంధాలు కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా దిగజారిన తరుణంలో గత జనవరి 12న ఆయన బాధ్యతలు స్వీకరించారు. ద్వైపాక్షిక సంబంధాలను ఎన్నడూ లేనంత బలోపేతం చేయడమే ఆ సందర్భంగా స్పష్టంగా ప్రకటించారు. 'నిజమైన మిత్రులు తొలుత విభేదించవచ్చు. కానీ అంతిమంగా ఒక్కతాటిపైకే వస్తారు' అని చెప్పుకొచ్చారు. అమెరికాకు భారత్ కంటే ముఖ్యమైన దేశం మరేదీ లేదని కూడా స్పష్టం చేశారు. ఖనిజాల అన్వేషణ, ఏఐ టెక్నాలజీ వాడకానికి సంబంధించి అమెరికా ఏర్పాటు చేసిన 'పాక్స్ సిలికా' కూటమిలో చేరాల్సిందిగా భారత్‌ను ఆహ్వానించారు కూడా. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న సుదీర్ఘ ప్రతిష్టంభన కాస్తా ఆయన వచ్చిన మూడు వారాల్లోపే వీడిపోవడం విశేషం. ట్రంప్‌కు అత్యంత సన్నిహితునిగా గోర్‌కు పేరుంది. ఏ సందర్భంలోనైనా గోర్‌ను తాను పూర్తిగా విశ్వసిస్తానని ట్రంప్ చెబుతుంటారు. భారత్‌తో ఒప్పందం, టారిఫ్‌ల తగ్గింపు విషయంలో ట్రంప్‌పై ఆయన ప్రభావం చాలా ఉన్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు.

**మాకు సమాచారం లేదు: రష్యా**

మాస్కో: చమురు కొనుగోళ్ల నిలిపి వేతపై భారత్ నుంచి ఇప్పటి దాకా అధికారికంగా ఎలాంటి సమాచారమూ లేదని రష్యా పేర్కొంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పూర్తిగా నిలిపేసేందుకు భారత్ అంగీకరించినట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం తెలిసిందే. ఇకపై వెనెజువెలా నుంచే భారత్ అధికంగా చమురు కొనుగోలు చేస్తుందని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ మంగళవారం ఈ మేరకు స్పందించారు. భారత్‌తో వ్యూహాత్మక బంధాన్ని బలోపేతం చేసుకోవాలన్నదే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ట్రంప్ వ్యాఖ్య లను నిశితంగా పరిశీలి స్తున్నట్టు రష్యా ఇంధన రంగ వ్యవహారాలు చూసే ఉప ప్రధాని అలెగ్జాండర్ నొవాక్ చెప్పారు. భారత రిఫైనరీల నుంచి ఒప్పందాల రద్దు దిశగా ఎలాంటి నోటీసులూ అందలేదని రష్యా ఇంధన శాఖ వర్గాలు కూడా స్పష్టం చేశాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం అనంతరం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ భారీగా పెంచుకోవడం తెలిసిందే. ఆ దేశం నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న దేశంగా కూడా నిలిచింది. దీనిపై అమెరికాతో పాటు యూరప్ దేశాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినా లెక్కచేయని సంగతి తెలిసిందే.

## సీఈసీని అభిశంసించాలి

న్యూఢిల్లీ

ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసించాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ అన్నారు. ఆయనపై అభిశంసనకు తీర్మానం ప్రవేశపెడితే తాము కచ్చితంగా మద్దతిస్తామని ప్రకటించారు. ఈ విషయంలో ఇతర విపక్ష పార్టీలు సైతం ముందుకు రావాలని కోరారు. ఆమె మంగళవారం ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బెంగాల్‌లో తమ పార్టీ మద్దతుదారుల ఓట్లను ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ముసుగులో తొలగిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలకు సీఈసీని జబాబుదారీ చేస్తూ చట్టం తీసుకురావాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన సూచనను మమతా బెనర్జీ గట్టిగా సమర్థించారు. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయి కాబట్టి సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసించాలని తేల్చిచెప్పారు. ఈ దిశగా కాంగ్రెస్ ముందడుగు వేస్తే మద్దతిస్తామని అన్నారు.

**ఓట్లు తొలగిస్తే బాధితులు ఎక్కడికెళ్లాలి?**

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామన మమతా బెనర్జీ తేల్చిచెప్పారు. ఎన్నికల సంఘాన్ని వాడుకోకుండా తమతో ముఖాముఖి తలపడాలని బీజేపీకి సవాలు విసిరారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ వల్ల దళితులు, గిరిజనులు, మైనార్టీలు, అణగారినవర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని, వారి ఓట్లు రద్దవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఎస్ఐఆర్‌తో తొలగింపునకు గురైన ఓట్లు వందశాతం తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులవేనని చెప్పారు. బీజేపీపై అనుమానం రాకుండా ఒకటి రెండు ఓట్లు ఇతర పార్టీల మద్దతుదారులవి కూడా తొలగించి ఉండొచ్చని వ్యాఖ్యానించారు. ఓట్లు తొలగిస్తే వారంతా ఎక్కడికి వెళ్లాలి? అని ప్రశ్నించారు.

**నేడు సుప్రీంకోర్టులో విచారణకు మమత హాజరు!**

బెంగాల్‌లో ఎస్ఐఆర్ చేపట్టడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టనుంది. ఈ విచారణకు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది.

## నిబంధనలు పాటించాల్సిందే



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలని ప్రఖ్యాత సోషల్ మీడియా కంపెనీలు వాట్సాప్, మెటాలకు సుప్రీంకోర్టు హితవు పలికింది. భారత ప్రజల గోప్యతా (ప్రైవసీ) హక్కును కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాము రాజీపడేది లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. దేశంలోని కోట్లాది పేద, నిరక్షరాస్య ప్రజలకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా అని వాట్సాప్, మెటాలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. పేద మహిళ, రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే నిరుపేద వ్యక్తి, ఎవరైనా తమిళం మాత్రమే మాట్లాడే వ్యక్తి లాంటి వాళ్లకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా అని సోషల్ మీడియా కంపెనీలను సుప్రీంకోర్టు బెంచ్ నిలదీసింది. కొన్నిసార్లయితే తమలాంటి వ్యక్తులే ఆ పాలసీలను అర్థం చేసుకోలేక సతమతం అవుతుంటారని ధర్మాసనం పేర్కొంది. 2024 నవంబరు 18న వాట్సాప్ నిర్వాహక కంపెనీ మెటాపై రూ.213.14 కోట్ల జరిమానాను కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించింది. వాట్సాప్ యూజర్ల సమాచారాన్ని అడ్వర్టయిజ్‌మెంట్ కంపెనీలకు షేర్ చేసే ప్రక్రియపైనా ఐదేళ్ల నిషేధాన్ని విధించింది. "వాడితే వాడండి, లేదంటే వదిలేయండి" అన్నట్టుగా వాట్సాప్ ప్రైవసీ పాలసీ ఉందని సీసీఐ వ్యాఖ్యానించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వాట్సాప్, మెటా అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశాయి. మంగళవారం వీటిపై విచారణ నిర్వహించే క్రమంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తాజా వ్యాఖ్యలు చేసింది.భారత ప్రభుత్వ సంస్థ సీసీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, వాట్సాప్, మెటా కంపెనీల తరఫు న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, అఖిల్ సిబల్ వాదనలు వినిపించారు. నిలిపివేయండి (ఆప్ట్ ఔట్) అనే ప్రస్తావన తమ ప్రైవసీ పాలసీలో ఉందని, అలాంటప్పుడు యూజర్ల సమాచారాన్ని తాము వాణిజ్య ప్రకటనల సంస్థలకు బదిలీ చేయడంపై అభ్యంతరం ఎందుకని వాట్సాప్ తరఫు న్యాయవాదులు వాదించారు. ఆప్ట్ ఔట్ లాంటి ఆప్షన్ల గురించి తమలాంటి వాళ్లకే సరిగ్గా తెలియదని, ఎక్కడో బిహార్‌లోని మారుమూల పల్లెల్లో ఉండే భారతీయులకు ఎలా తెలుస్తుందని సుప్రీంకోర్టు బెంచ్ ప్రశ్నించింది. ప్రైవసీ పాలసీ మాటున భారతీయ వాట్సాప్ యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేస్తున్నారని మండిపడింది. ఇలా జరగకుండా అడ్డుకుంటామని ధర్మాసనం తేల్చి చెప్పింది.ఈక్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తన వ్యక్తిగత అనుభవం ఒకటి చెప్పారు. "కొంతమంది వాట్సాప్ యూజర్లు, డాక్టర్లతో వాట్సాప్‌లో ప్రైవేట్ ఛాటింగ్ చేశారట. ఆ వెంటనే వాళ్లకు మెడిసిన్స్‌కు సంబంధించియాడ్స్ కనిపించడం మొదలైందట. ఈ లెక్కన యూజర్ల సమాచారాన్ని, ఆసక్తులను కూడా డబ్బుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు" అని సీజేఐ పేర్కొన్నారు. వాట్సాప్ తరఫు న్యాయవాదులు స్పందిస్తూ, అన్ని వాట్సాప్ మెసేజ్‌లు ఎండ్ టుఎండ్ ఎన్‌క్రిప్టెడ్‌గా ఉంటాయన్నారు. స్వయంగా వాట్సాప్ కంపెనీ కూడా వాటిని చూడలేదని స్పష్టం చేశారు.సీసీఐ తరఫు న్యాయవాది తుషార్ మెహతా జోక్యం చేసుకుంటూ, యూజర్ల సమాచారాన్ని అడ్వర్టయిజ్‌మెంట్ కంపెనీలకు షేర్ చేసే విషయంలో వాట్సాప్, మెటాలు దోపిడీదారు వైఖరితో అన్యాయంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. యూజర్ల నుంచి నిర్దిష్ట అనుమతిని పొందకుండానే వారి వ్యక్తిగత యాక్టివిటీలు, ఆసక్తుల సమాచారాన్ని సోషల్ మీడియా కంపెనీలు అమ్ముకోకుండా నిరోధించాలని తుషార్ మెహతా కోరారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం ప్రకారం సోషల్ మీడియా యూజర్ల మెటా డేటా భద్రత కోసం నిర్దిష్ట మార్గదర్శకాలను ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విన్నవించారు.తుషార్ మెహతా వాదనతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఏకీభవిస్తూ రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలని వాట్సాప్, మెటాలను హెచ్చరించారు. ఈ లిటిగేషన్‌లో భారత ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖను కూడా ఒక పక్షంగా చేరుస్తున్నట్లు వెల్లడించారు. సోషల్ మీడియా యూజర్ల మెటా డేటా భద్రతపై తగిన సూచనలను తమకు సమర్పించాలని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖను సీజేఐ ఆదేశించారు.ఈ అంశంపై వాదనలు ముగిసే వరకు యూజర్లకు సంబంధించిన ఏ సమాచారాన్నీ మెటా కంపెనీకి ఇవ్వొద్దని వాట్సాప్‌కు సుప్రీంకోర్టు బెంచ్ ఆర్డర్ ఇచ్చింది. సోషల్ మీడియా కంపెనీల వాణిజ్య వ్యవహారాల వల్ల భారత పౌరుల ప్రాథమిక గోప్యతా హక్కుకు భంగం కలగరాదని తేల్చి చెప్పింది. డేటా షేరింగ్ పేరుతో భారత పౌరుల ప్రైవసీ హక్కుతో ఆటలు ఆడటం సరికాదని పేర్కొంది. అన్యాయంగా వాట్సాప్ యూజర్ల సమాచారాన్ని ఇతరులకు షేర్ చేసేందుకు టెక్ కంపెనీలకు అనుమతి ఇచ్చేది లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. టెక్ దిగ్గజ కంపెనీల ప్రైవసీ షరతులు, నిబంధనలకు చాలా తెలివిగా రూపకల్పన చేశారని మండిపడింది. ఈ అంశంపై మళ్లీ ఫిబ్రవరి 9న వాదనలు వింటామని, ఆ రోజునే మధ్యంతర ఆదేశాలను జారీ చేస్తామని ధర్మాసనం పేర్కొంది.

సంపాదకీయం

# బంగారం భద్రతా సాధనమా?

భారతీయ సామాజిక ఆర్థిక వ్యవస్థలో బంగారం అనేది కేవలం విలువైన లోహం మాత్రమే కాదు, అది ఒక సాంస్కృతిక మూలధనం, సామాజిక ప్రతిష్ఠా సూచిక, ఆర్థిక భద్రతా సాధనంగా బలంగా స్థిరపడిపోయింది. ముఖ్యంగా వివాహాలు, పండుగలు, కుటుంబ పరంపరలు వంటి సందర్భాల్లో బంగారం వినియోగం ఒక అనివార్య ఆచారంలా మారింది. అయితే ఇటీవలి కాలంలో బంగారం ధరల్లో చోటుచేసుకుంటున్న అసాధారణ పెరుగుదల, వ్యక్తిగత కుటుంబాల స్థాయిని మించి, సమగ్ర జాతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాలను మోపుతోంది. మధ్య తరగతి జీవితంలో బంగారం ధరల పెరుగుదల ఒక రకమైన వినియోగ ఒత్తిడిను సృష్టిస్తోంది. స్థిర ఆదాయం ఉన్నప్పటికీ పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఆరోగ్య వ్యయాలు, విద్యా ఖర్చులు వంటి అంశాల మధ్య బంగారం కొనుగోలు అనేది ఒక ఆర్థిక విరోధాభాసంగా మారింది. బంగారం కొనాలనే సామాజిక అంచనాలు ఒకవైపు, కొనలేని ఆర్థిక వాస్తవాలు మరోవైపు ఉండడం వల్ల మధ్యతరగతి కుటుంబాలు తీవ్రమైన మానసిక, ఆర్థిక ఒత్తిడికి లోనవుతున్నాయి. బంగారం ధరల పెరుగుదల ప్రభావం అత్యంత తీవ్రంగా పడేది ఆడపిల్ల తల్లిదండ్రుల మీదనే. భారతీయ సమాజంలో ఇంకా పూర్తిగా నిర్మూలించబడని కట్న భావజాలం, సామాజిక పోటీ ధోరణి, పరువు ప్రతిష్ఠల పట్ల అతిగా ఆలోచించే మనస్తత్వం కలసి, ఒక ఆడపిల్ల తండ్రిని, తల్లిని ఒక సాంఘిక బాధ్యతా సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయి. కుమార్తె వివాహం అనగానే ఆభరణాలు, కట్నం, ఆడంబర ఖర్చులు అనే భావన తల్లిదండ్రుల మనసులో సహజంగానే కలుగుతోంది. ఈ భారం కోసం తల్లిదండ్రులు తమ జీవితకాలపు పొదుపును ఖర్చు చేయడమే కాకుండా, బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులు, బంగారం తాకట్టు వంటి మార్గాలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా వారు ఒక అప్పుల చట్రంలో చిక్కుకుని, వివాహం పూర్తయిన తర్వాత కూడా సంవత్సరాల తరబడి ఆర్థిక భారాన్ని మోస్తూ జీవించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, ఇది తల్లిదండ్రుల మానసిక ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావం చూపించే ఒక మానసిక ఒత్తిడి సంక్షోభంగా మారుతోంది. సంపన్న వర్గాల దృష్టిలో మాత్రం బంగారం ఒక హెడ్జింగ్ సాధనంగా పనిచేస్తోంది. ద్రవ్యోల్బణం, మార్కెట్ అస్థిరత, స్టాక్ మార్కెట్ పతనం వంటి పరిస్థితుల్లో బంగారం ఒక భద్రమైన పెట్టుబడిగా మారుతుంది. ధరలు పెరిగే కొద్దీ వారి సంపద విలువ కూడా పెరుగుతూ, ఇది ఒక సంపద విస్తరణ యంత్రాంగంగా పనిచేస్తోంది. దీని వల్ల సామాజిక, ఆర్థిక, అసమానతలు మరింత లోతుగా పెరుగుతున్నాయి. సమగ్ర ఆర్థిక వ్యవస్థ పరంగా చూస్తే, బంగారం ధరల పెరుగుదల దేశానికి తీవ్రమైన దిగుమతి భారాన్ని కలిగిస్తోంది. భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న బంగారం దిగుమతి దేశం కావడం వల్ల, ధరలు పెరిగినప్పుడు విదేశీ మారకద్రవ్య నిల్వలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది చెల్లింపుల సమతుల్యత లోటును పెంచి, రూపాయి విలువను బలహీనపరుస్తుంది. రూపాయి బలహీనపడిన కొద్దీ దిగుమతుల ఖర్చు మరింత పెరిగి, ద్రవ్యోల్బణం మరోసారి తీవ్రమవుతుంది. ఇది ఒక ఆర్థిక దుష్చక్రంగా మారుతుంది. ఇంకా ముఖ్యమైన అంశం ఏమిటంటే, బంగారంపై అధిక పెట్టుబడి పెట్టడం వల్ల దేశంలో ఉత్పాదక మూలధనం క్షీణిస్తోంది. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, స్టార్టప్‌లు, సాంకేతిక రంగాల్లో పెట్టుబడి పెట్టాల్సిన డబ్బు బంగారం రూపంలో నిల్వ అయి, ఆర్థిక వృద్ధి రేటును దీర్ఘకాలంలో మందగించే ప్రమాదాన్ని కలిగిస్తోంది. ఇది దేశానికి ఒక అవుట్‌పుట్ గ్యాప్‌ను సృష్టిస్తోంది. ప్రభుత్వ వైఖరి విషయానికి వస్తే, బంగారం ధరలను నేరుగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, దిగుమతి సుంకాలు, జీఎస్‌టి, సావరిన్ గోల్డ్ బాండ్లు వంటి విధానాల ద్వారా ప్రజలను భౌతిక బంగారం కొనుగోలు నుంచి దూరం పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇది ఒక రకమైన విధానాత్మక హస్తక్షేపం. కానీ సామాజిక మానసికత మారకుండా, కేవలం విధానాలతో సమస్య పరిష్కారం సాధ్యం కాదు. భవిష్యత్తులో బంగారం ధరలు ఇలాగే పెరుగుతూ ఉంటే, మధ్యతరగతి సమాజంలో ఆర్థిక అస్థిరత, వినియోగ సామర్థ్యంలో తగ్గుదల, అప్పుల భారంతో కూడిన జీవితం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. దీర్ఘకాలంలో ఇది ఒక తరతరాల పేదరిక చట్రంగా మారే ప్రమాదం ఉంది. నివారణ మార్గాలుగా ముందుగా సామాజిక దృక్పథంలో మార్పు అవసరం. కట్నం, ఆడంబర వివాహాలను సామాజికంగా నిరుత్సాహపరచాలి. బంగారాన్ని గౌరవానికి ప్రమాణంగా కాకుండా, ఒక సాధారణ పెట్టుబడి సాధనంగా మాత్రమే చూడాలి. ప్రజలు మ్యూచువల్ ఫండ్లు, పెన్షన్ పథకాలు, సావరిన్ గోల్డ్ బాండ్లు వంటి ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాలను ఎంచుకోవాలి. ప్రభుత్వం ఆర్థిక విద్యను పాఠశాల స్థాయి నుంచే ప్రవేశపెట్టి, ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంచాలి. ముగింపుగా, బంగారం ధరల పెరుగుదల అనేది కేవలం మార్కెట్ పరిణామం కాదు, అది ఒక వ్యవస్థాత్మక ఆర్థిక హెచ్చరిక. దీన్ని సమాజం సమయానుకూలంగా గ్రహించకపోతే, మధ్యతరగతి మాత్రమే కాదు, జాతీయ ఆర్థిక వ్యవస్థ కూడా దీర్ఘకాలంలో తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది. బంగారం కంటే విలువైనది మన మానవ మూలధనం, ఆర్థిక అవగాహన, సామాజిక సంస్కరణలే అన్న సత్యాన్ని గుర్తించడమే నిజమైన పరిష్కారం.

# సమైక్య ప్రత్యేక పోరాటమే క్యాన్సర్ వ్యాధి కట్టడికి ఏకైక మార్గం



ఖచ్చితమైన చికిత్స అందుబాటులో లేని కారణంగా క్యాన్సర్ వ్యాధితో పెద్ద సంఖ్యలో రోగులు మరణించడం ఒక ప్రపంచ ప్రజారోగ్య సమస్యగా మారింది. శరీరంలోని ఏ భాగానికి చెందిన కణజాలమైనా నియంత్రణ లేకుండా అపరిమితంగా పెరగడంతో ట్యూమర్స్ ఏర్పడడంతో పాటు ఇతర శరీర కణజాలాలు కూడా విధ్వంసం చేయబడడాన్ని క్యాన్సర్ అని అర్థం చేసుకోవాలి. నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల్లో గుండె జబ్బుల (63.3 శాతం) తర్వాత 2వ అత్యధిక మరణాలకు కారణం అవుతున్న క్యాన్సర్ (18.1 శాతం) ఒక ప్రపంచ స్థాయి సమస్యగా గుర్తించబడింది. అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో దినదినం పెరుగుతున్న క్యాన్సర్ కేసులు మన ప్రజారోగ్య విభాగాలకు సవాలుగా నిలుస్తున్నాయి. క్యాన్సర్లలో వందకు పైగా రకాలు ఉన్నప్పటికీ ఊపిరితిత్తులు, రొమ్ము, గర్భాశయ, ప్రోస్టేట్, చర్మం, జీర్ణనాళ క్యాన్సర్లు అతి ముఖ్యమైనవి. మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తే, పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ మహిళలు, పురుషుల్లో కూడా ఎక్కువగానే కనిపిస్తుంది. పిల్లల్లో (బాలలు, బాలికలు) లింఫోయిడ్ ల్యుకేమియా(రక్త) క్యాన్సర్ అధికంగా కనిపిస్తున్నది. ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి, నివారణ మార్గాలు, చికిత్స మార్గాలు, రోగ లక్షణాలు లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏట 04 ఫిబ్రవరి రోజున "ప్రపంచ క్యాన్సర్ దినం" నిర్వహించుట 2000 సంవత్సరం నుంచి ప్రారంభం అయ్యింది. ప్రపంచ క్యాన్సర్ దినం-2026 ఇతివృత్తంగా "యునైటెడ్ బై యూనిక్(ప్రత్యేకమైన ఐక్యతతో క్యాన్సర్ కట్టడి పోరాటం)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడడం, క్యాన్సర్ రోగాన్ని తొలి దశలో గుర్తించి వైద్య చికిత్సలు పొందడం, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు లాంటి అంశాలను ప్రపంచ మానవాళికి చేర్చడానికి విశ్వవ్యాప్తంగా ఐక్య పోరాటం చేయడమే ఉత్తమ మార్గమని నిర్ణయించడం సముచితంగా ఉన్నది. క్యాన్సర్ వ్యాధి రావడానికి ముఖ్య కారణాలుగా జన్యు మార్పులు, అనువంశిక మార్గాలు, పొగ తాగడం, అధిక ఆల్కహాల్ సేవనం, స్థూలకాయం, పర్యావరణ కాలుష్యం, ప్రమాదకర రసాయనాలతో పని చేయడం, రేడియోషన్‌కు గురి కావడం, ప్రాసెస్డ్ ఫుడ్, శారీరక వ్యాయామం కొరవడడం, నిశ్చల జీవనశైలి, ఆలస్యంగా గుర్తించడం, అవగాహన లోపం, పేదరికం, సూర్యకిరణాల్లో అతినీలలో హిత కిరణాలకు గురి కావడం లాంటివి పేర్కొనబడినవి. క్యాన్సర్ వ్యాధి రోగ లక్షణాల్లో గడ్డలు లేదా ట్యూమర్స్ ఏర్పడడం, బరువు తగ్గడం, రక్తస్రావం కలగడం, అలసట, చర్మ మార్పులు, దగ్గు, మలబద్ధకం, మింగడంలో అసౌకర్యం, గురక, అజీర్ణం, జ్వరం, రక్తహీనత, సంతానోత్పత్తి సమస్యలు, చమట పట్టడం, దురలవాట్లు, కుటుంబ చరిత్ర, నిరక్షరాస్యత లాంటివి వస్తాయి. క్యాన్సర్ నిర్ధారణలో రక్త పరీక్షలు, ఇమేజింగ్ పరీక్షలు, ఎండోస్కొపీ లాంటివి వినియోగించబడుతున్నాయి. క్యాన్సర్ చికిత్సలో సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యూనోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, హార్మోన్ థెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ లాంటి విధానాలు అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్ రాకుండా చూసుకోవలసి జాగ్రత్తల్లో పోషకాహారం తీసుకోవడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం, శరీర బరువు నియంత్రణలో ఉంచుకోవడం, ఆల్కహాల్‌కు దూరంగా ఉండడం, పొగాకు ఉత్పత్తులకు చరమగీతం పాడడం, శారీరక వ్యాయామం, టీకాలు తీసుకోవడం, ఇన్‌ఫెక్షన్ కాకుండా చూసుకోవడం, చురుకైన దిన చర్య పాటించడం, క్యాన్సర్ రిస్కులకు దూరంగా ఉండడం, సూర్యుడి అతినీలలోహిత కిరణాలు సోకకుండా జాగ్రత్త పడడం లాంటివి తప్పనిసరిగా పాటించాలి. భారత్‌లో క్యాన్సర్ వ్యాధి 12 శాతం నుంచి 18 శాతం వరకు పెరగడం గమనించారు. మన దేశంలో క్యాన్సర్ వ్యాధిని ముదిరిన తర్వాత గుర్తించడం జరుగుతున్నందున క్యాన్సర్ కారణ మరణాలు అధికంగా నమోదు అవుతున్నాయి. భారతీయుల జీవిత కాలంలో ప్రతి 9 మందిలో ఒక్కరికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. క్యాన్సర్ భూతం కోరలు చాచడంతో భారత వైద్య ఆరోగ్య శాఖకు సవాళ్లు క్రమంగా పెరుగుతున్నాయి. భారత్‌లో ఐదేళ్ల పాటు గర్భాశయ క్యాన్సర్ వ్యాధి చికిత్స రేటు 51.7 శాతం, రొమ్ము క్యాన్సర్ 66.4 శాతంగా నమోదు అవుతున్నది. అన్ని రకాల క్యాన్సర్లలో ఊపిరితిత్తులు, గర్భాశయ, పాంక్రియాటిక్ క్యాన్సర్లు అతి ప్రమాదక రమైనవిగా గుర్తించబడినవి. క్యాన్సర్ రోగులకు చికిత్సలు చేస్తున్న ఆంకాలజీ వైద్యులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, ప్యాథాలజిస్టులు, ఆంకాలజీ నర్సుల సేవలకు కృతజ్ఞతలు తెలిపే సందర్భంగా కూడా ప్రపంచ క్యాన్సర్ దినం వేదికలు ఉపయోగపడాలి. నిరక్షరాస్యత, పేదరికం, పోషకాహారలోపం లాంటి కారణాలతో మన దేశంలో క్యాన్సర్ అతిగా ప్రబలుతున్నందున ప్రతి ఒక్కరు దీని పట్ల అవగాహన కలిగి ఉండడం, అవగాహన కల్పించడం నిరంతరం జరగాలి. క్యాన్సర్ రోగులు లేని భారతాన్ని నిర్మించే కృషి చేయాలి.

# మాడభూషి జీవితం నేటి తరానికి ఆదర్శం



మాడభూషి అనంత శయనం అయ్యం గార్ ప్రముఖ న్యాయ వాది గా, సామాజిక కార్యకర్తగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, అత్యుత్త మ పార్లమెంటు సభ్యుడిగా, వక్తగా, విశిష్ట పండితుడిగా, లోకసభ స్పీకర్‌గా, పాత తరానికి చెందిన జాతీయ నాయకులలో విశిష్ట స్థానం దక్కించు కున్నారు. అయ్యంగార్ 1891 ఫిబ్రవరి 4న ఆంధ్రప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక పట్టణం తిరుపతి సమీపంలో తిరుచనూరులో జన్మించారు. తిరుపతి లోని దేవస్థానం ఉన్నత పాఠశాలలో ప్రారంభ విద్యను పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం మద్రాసుకు వెళ్లారు. మద్రాసులోని పచయ్యప్ప కళాశాల నుండి బిఎ పట్టా పొందిన తరువాత, 1913 లో మద్రాస్ లా కాలేజీ నుండి న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు. 1912లో గణిత విషయ ఉపాధ్యాయు డిగా నియుక్తులై, 1915లో న్యాయ వాద వృత్తిలోకి ప్రవేశించారు. స్వల్ప వ్యవధిలో, ఒక ప్రొఫెషనల్ న్యాయవాదిగా, అసాధారణ సామర్థ్యంతో ఖ్యాతిని పొందారు. జీవనోపాధిని సంపాదించే సాధనం గా మాత్రమే న్యాయవాద వృత్తిని చూడక, భారత ప్రజల అవసరాలకు అనుగుణంగా దేశ న్యాయ వ్యవస్థను మెరుగు పరచడంలో ఆసక్తి చూపారు. అయ్యంగార్ చాలా చిన్న వయస్సు లోనే స్వాతంత్ర్య ఉద్యమం లోకి ప్రవేశించారు. తన సొంత రాష్ట్రం లోనే, బ్రిటిష్ వలస వాదానికి వ్యతి రేకంగా జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రముఖ వ్యక్తులలో ఒకరిగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో ఉండి, పోరాడటమే లక్ష్యంగా, 1934 లో కేంద్ర శాసన సభ ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించు కున్నప్పుడు, అయ్యం గార్ అధిక మెజారిటీతో సభకు ఎన్నికయ్యారు. వాస్తవాలు మరియు గణాంకాలతో ఆయన సహజమైన చర్చా నైపుణ్యాల ద్వారా, అయ్యంగార్ త్వరలోనే అసెంబ్లీలో తన వాదనా పటిమతో తనదైన ముద్ర వేశారు. మొదట వ్యక్తిగత సత్యాగ్రహ ప్రచారంలో తరువాత 1942 'క్విట్ ఇండియా ఉద్యమంలో' పాల్గొన్నం దుకు 1940, 1944 మధ్య అయ్యం గార్ దాదాపు మూడు సంవత్స రాలు జైలు శిక్ష అనుభవించారు. రాజకీయ స్వేచ్ఛ కోసం ఉద్యమం లో చురుకుగా పాల్గొనడమే కాకుండా, సమాజం లోని అణగా రిన వర్గాల, సామాజిక విముక్తి దిశగా, నిర్దేశించిన వివిధ కార్య కలాపాలలో అయ్యంగార్ పాల్గొ న్నారు. అంటరాని సామర్థ్యం వంటి సామాజిక చెడులతో పోరాడటానికి గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమాల నుండి ప్రేరణ పొందిన అయ్యంగార్, హరిజనులకు ఆలయ ప్రవేశం, అంటరాని తనం నిర్మూలన కోసం ఉద్యమాలలో ముందంజలో ఉన్నా రు. తరువాత, హరిజన్ సేవక్ సంఘ అధ్యక్షుడిగా తమ సామ ర్థ్యంలో, హరిజనుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు. ఆయన మొట్టమొదటి సారిగా చిత్తూరు మున్సిపల్ కౌన్సిల్ కు ఎన్నిక అయ్యారు. తరువాత, చిత్తూరు కో - ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం ఆంధ్ర ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ఎంపిక అయి నారు. 1946-47 మధ్య కాలంలో పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ కార్య దర్శిగా కూడా పని చేశారు. రాజ్యాం గ అసెంబ్లీ సభ్యునిగా పని చేశారు. జి.వి.మవలంకర్‌ను రాజ్యాంగ అసెంబ్లీ (శాసనసభ) స్పీకర్‌గా ఎన్నుకున్న నేపథ్యంలో, అయ్యం గార్‌ను దాని డిప్యూటీ స్పీకర్‌గా ఎంపిక చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ స్టీరింగ్ కమిటీలో కూడా పని చేశారు. 1950-52 మధ్య కాలంలో అయ్యంగార్ తాత్కాలిక పార్ల మెంటు డిప్యూటీ స్పీకర్‌గా కొన సాగారు. 1950 లో తాత్కాలిక పార్లమెంట్ మొదటి అంచనా కమిటీకి ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. సమావేశాలను నైపుణ్యంగా నిర్వహించారు. అయ్యంగార్ గొప్ప, సమర్థ వంతమైన పార్ల మెంటు సభ్యుడని నిరూపించు కున్నారు. పార్లమెంటరీ నిబంధన లను నిలబెట్టడానికి కట్టుబడి ఉన్నారు. 1957 లో రెండవ లోక్‌సభ ఏర్పడి నప్పుడు, అయ్యంగార్ ఐదేళ్ల పాటు ఆయనను స్పీకర్‌గా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. వాయిదా తీర్మా నాలు, బిల్లులు, తీర్మానాలు, స్టాండింగ్ కమిటీలు, కాలింగ్ అటెన్షన్ నోటీసులు మొదలైన వాటిపై అయ్యంగార్ పద్ధతి అనుసరణీయంగా మారింది. 1960 లో టోక్యోలో జరిగిన 49 వ ఇంటర్ పార్లమెంటరీ సమావేశానికి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి నాయకుడిగా పనిచేసిన ఆయన, భారతదేశం లోని శాసన సభల ప్రిసైడింగ్ అధికారుల సమా వేశాల నిర్వహణలో ఆసక్తి చూపారు. 1962 సార్వత్రిక ఎన్ని కలలో అయ్యంగార్ మూడవ సారి లోక్‌సభకు ఎన్నికైనా, బీహార్ గవర్నర్‌గా పనిచేయడానికి వీలుగా ఆయన సభ్యత్వానికి రాజీనామా చేశారు. దాదాపు మూడు దశాబ్దాల విశిష్ట పార్లమెంటరీ జీవితంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. రాజకీయ జీవితాన్ని విడిచిపెట్టిన తరువాత, హరిజన్ సేవక్ సంఘ్, రామ్ విలాస్ సభ, చిత్తూరు డ్రామాటిక్ అసోసియేషన్స్, కాన్స్టిట్యూ షన్ క్లబ్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ వరల్డ్ ఫెడరల్ గవర్నమెంట్ తదితర సామాజిక - సాంస్కృతిక, విద్యా సంస్థలతో సంబంధం కొనసాగించారు. పార్లమెంటరీ జీవితం తరువాత, తన జీవితాంతం అయ్యంగార్ ఫిలాసఫీ, సంస్కృత సాహిత్యం, భారతీయ సంస్కృతి అధ్యయనం ప్రచారం పట్ల ఆయన ఎంతో ఆసక్తి చూపారు. కొంతకాలం సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సభ్యుడిగా, రిషికుల్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్‌గా పని చేశారు. భారత పార్లమెంటుపై ఒక పుస్తకాన్ని కూడా రాశారు. మతాలు ప్రధానంగా మనిషికి, మనిషికి మధ్య ఉన్న తేడాలను తొలగించడానికి, మనిషిలో సోదర భావనను పెంపొందించ డానికి తద్వారా అతన్ని ఉద్ధరించడానికి సహాయపడతాయని నమ్మారు. అయ్యంగార్ ప్రకారం, ఉన్నత కులం లేదా తక్కువ కులం వంటివి ఏవీ లేవు, కానీ ఉన్నత చైతన్యం, తక్కువ చైతన్యం మాత్రమే ఉన్నాయి, ఈ రెండింటికి పుట్టుకతో సంబంధం లేదు. పుట్టుక ప్రాతిపదికన ఆరాధన హక్కును తిరస్కరించడం దైవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరం అని నమ్మారు. ఈ నమ్మకమే హిందూ దేవాలయాల లోకి ప్రవేశించాలన్న దళితుల వాదనకు మద్దతు ఇవ్వడానికి ఆయన్ని ప్రేరేపించింది. బీహార్ గవర్నర్‌గా పూర్తి కాలం పనిచేసిన తరువాత, శేష జీవితం గడపడానికి తన స్వగ్రామమైన తిరుపతికి తిరిగి వచ్చి, అయ్యం గార్ 1978 మార్చి 19 న తన 87 వ ఏట చివరి శ్వాస తీసుకునే వరకు సేవలు అందించారు. నిబద్ధత కలిగిన వ్యక్తిగా చరిత్రలో నిలిచారు.



# ఈ లక్షణాలు ఉంటే పైల్స్ వచ్చే అవకాశం ఎక్కువ?

చాలా మందికి రకరకాల సమస్యలు ఉంటాయి. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు. వీటిని నిర్లక్ష్యం చేసినట్లయితే తీవ్రమైన అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. ఇక చాలా మందిలో ఫైల్స్ సమస్య కూడా ఉంటుంది. ఇది కూడా పెద్ద సమస్యే. ముందస్తుగా లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకుంటే బాగుంటుందంటున్నారు నిపుణులు. చాలా మంది మలబద్ధ పెద్ద సమస్య కాదని భావిస్తారు. ప్రారంభ దశలో మీరు దానిని నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలంలో మీకు మూలవ్యాధి వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు మాత్రమే కాదు, అన్ని వయసుల వారికి మలబద్ధకం రావచ్చు. వారి ఆహారం దానికి ప్రధాన కారణం. దానిని సరిదిద్దకపోయినా ప్రారంభంలోనే మలబద్ధకం గుర్తించకపోతే అది ఫైల్స్‌గా మారే ప్రమాదం ఎక్కువగా ఉంటుందంటున్నారు నిపుణులు. అరుదుగా లేదా ఎక్కువసేపు మలవిసర్జన జరగడం మలబద్ధకం ప్రధాన లక్షణం. వారానికి మూడు లేదా అంతకంటే తక్కువ మలవిసర్జన జరగడం మలబద్ధకానికి సంకేతం. ఇది ఇలాగే కొనసాగితే మలబద్ధకం వచ్చే అవకాశం ఉంది. మీకు తరచుగా మలవిసర్జనలు జరుగుతున్నా లేదా ప్రతిరోజూ మలవిసర్జనలు జరిగినా, మీ మలవిసర్జన సులభంగా జరగాలి. కానీ మీ మలవిసర్జన గట్టిగా, పొడిగా మారితే అది మలబద్ధకం. కాఫీ తాగితేనే మలవిసర్జన చేయగలం. మలవిసర్జన చేసే ముందు వేడినీరు తాగకపోతే అస్సలు మలవిసర్జన చేయలేరు. మలవిసర్జన చేసేటప్పుడు నొప్పి లేదా ఇబ్బంది లేకుండా చేయలేరు. ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నట్లయితే ఇది ఖచ్చితంగా మలబద్ధకమేనంటున్నారు నిపుణులు.రోజూ మలవిసర్జన చేసిన తర్వాత కూడా ప్రేగులలో వ్యర్థాలు ఉన్నప్పుడు, అజీర్ణం ఉన్నప్పుడు ఈ సమస్య వస్తుంది. సాధారణంగా మలవిసర్జన తర్వాత కడుపు ఖాళీగా, రిలాక్స్‌గా అనిపిస్తుంది. కానీ మలబద్ధకం సమస్య ఉంటే మలవిసర్జన తర్వాత కూడా కడుపు బరువుగా అనిపిస్తుంది. అది ఖాళీగా అనిపించదు. అసౌకర్యంగా అనిపిస్తుంది. ఇలా జరిగినట్లయితే మీకు ఫైల్స్ వ్యాధి వచ్చే అవకాశాలు ఉంటాయంటున్నారు నిపుణులు.

# పసుపు పాలు తాగుతున్నారా?



ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. అయితే కర్కుమిన్‌కు ఒక బలహీనత ఉంది. ఇది మన రక్తంలో అంత సులభంగా కలిసిపోదు. మనం పసుపును కేవలం పాలతో కలిపి తాగితే అందులోని కర్కుమిన్ శరీరానికి పూర్తిగా అందదు. పసుపు పాలు తయారు చేసేటప్పుడు అందులో చిటికెడు మిరియాల పొడి తప్పనిసరిగా వేయాలి. భారతీయ ఇళ్లలో రాత్రి పడుకునే ముందు పసుపు పాలు తాగడం అనేది ఒక ఆచారం. జలుబు చేసినా, ఒళ్లు నొప్పులుగా ఉన్నా, రోగనిరోధక శక్తి పెంచుకోవాలన్నా మనకు గుర్తొచ్చే మొదటి చిట్కా ఇదే. అయితే మనలో చాలామంది పసుపు పాలు తయారు చేసేటప్పుడు ఒక కీలకమైన పొరపాటు చేస్తున్నారని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ ఒక్క తప్పు వల్ల పసుపులోని గుణాలు శరీరానికి అందకుండా పోతున్నాయి. పసుపులో కర్కుమిన్ అనే అద్భుతమైన పదార్థం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. అయితే కర్కుమిన్‌కు ఒక బలహీనత ఉంది. ఇది మన రక్తంలో అంత సులభంగా కలిసిపోదు. మనం పసుపును కేవలం పాలతో కలిపి తాగితే అందులోని కర్కుమిన్ శరీరానికి పూర్తిగా అందదు. పసుపు పాలు తయారు చేసేటప్పుడు అందులో చిటికెడు మిరియాల పొడి తప్పనిసరిగా వేయాలి. మిరియాల్లో పైపెరిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది పసుపులోని కర్కుమిన్‌ను శరీరం గ్రహించే శక్తిని ఏకంగా 2,000% పెంచుతుంది. అంటే మీరు మిరియాలు వేయకుండా పసుపు పాలు తాగితే, మీరు ఆశించిన ఆరోగ్య ప్రయోజనాలు మీకు అందవు. కర్కుమిన్ కొవ్వులో కరుగుతుంది. కాబట్టి పాలలో చిటికెడు నెయ్యి లేదా కొబ్బరి నూనె వేస్తే అది వేగంగా శరీరానికి అందుతుంది. తెల్ల చక్కెర ఆరోగ్యానికి అంత మంచిది కాదు. పసుపు పాలలో సహజమైన తీపి కోసం బెల్లం లేదా తేనె వాడటం మంచిది. ప్యాకెట్ పసుపు కంటే పసుపు కొమ్ములను దంచి వాడితే దాని ఫలితం అద్భుతంగా ఉంటుంది. రాత్రి పూట పసుపు పాలు తాగడం వల్ల ఒత్తిడి తగ్గి గాఢ నిద్ర పడుతుంది. కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులను తగ్గించడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసి చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. పసుపు పాలు జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. పసుపు పాలు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ.. అతిగా తాగడం వల్ల వేడి చేసే అవకాశం ఉంటుంది. అలాగే గర్భిణీలు, కిడ్నీలో రాళ్లు ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం.

## ఆరోగ్యానికి అమృతం లాంటి పండు



సపోటా యొక్క నిజమైన ఆరోగ్య ప్రయోజనాలు చాలామందికి ఇంకా తెలియవు. సపోటాను పచ్చిగా తినవచ్చు లేదా రసంగా తీసుకోవచ్చు. ప్రతిరోజూ ఆహారంలో సరైన మోతాదులో సపోటాను చేర్చుకుంటే, అనేక ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చు అని నిపుణులు చెబుతున్నారు. మన రోజువారీ ఆహారంలో సపోటాను చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. మనం సపోటాను సాధారణ పండుగానే తీసుకుంటాం. కానీ, సపోటా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. పోషకాలతో నిండిన ఈ పండు మనకు చాలా సులభంగా దొరుకుతుంది. దుకాణాల్లోనే కాదు, చాలా ఇళ్లలో కూడా ఇది సాధారణంగా కనిపిస్తుంది. అయినప్పటికీ, సపోటా యొక్క నిజమైన ఆరోగ్య ప్రయోజనాలు చాలామందికి ఇంకా తెలియవు. సపోటాను పచ్చిగా తినవచ్చు లేదా రసంగా తీసుకోవచ్చు. ప్రతిరోజూ ఆహారంలో సరైన మోతాదులో సపోటాను చేర్చుకుంటే, అనేక ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చు అని నిపుణులు చెబుతున్నారు. మన రోజువారీ ఆహారంలో సపోటాను చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వారానికి కనీసం మూడు సార్లు సపోటా తినడం వల్ల మలబద్ధకం సమస్యలు తగ్గుతాయి. జీర్ణ సంబంధిత ఇబ్బందులు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. సపోటాలో పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

# తరచుగా తుమ్ములు వస్తున్నాయా?

రోజులో ఒక్కసారో రెండుసార్లో తుమ్మడం సాధారణ విషయమే. కానీ రోజూ, పదే పదే, ముఖ్యంగా ఉదయం లేచిన వెంటనే లేదా దుమ్ము, వాసన, చలి తగిలినప్పుడు తుమ్ములు వస్తుంటే చాలామంది ఆందోళన చెందుతుంటారు. నిజంగా తరచుగా తుమ్ములు రావడం బలహీనమైన రోగనిరోధక వ్యవస్థకు సంకేతమేనా? రోజులో ఒక్కసారో రెండుసార్లో తుమ్మడం సాధారణ విషయమే. కానీ రోజూ, పదే పదే, ముఖ్యంగా ఉదయం లేచిన వెంటనే లేదా దుమ్ము, వాసన, చలి తగిలినప్పుడు తుమ్ములు వస్తుంటే చాలామంది ఆందోళన చెందుతుంటారు. కొందరు ఒకేసారి అనేకసార్లు తుమ్ములు తుమ్ముతుంటారు. దీంతో వారిలో "నాకు రోగనిరోధక శక్తి (ఇమ్యూనిటీ) తగ్గిపోయిందా?" అనే సందేహం చాలామందిలో కలుగుతుంది. నిజంగా తరచుగా తుమ్ములు రావడం బలహీనమైన రోగనిరోధక వ్యవస్థకు సంకేతమేనా? నిపుణులు ఏమంటున్నారు? పూర్తి వివరాలు తెలుసుకుందాం. తుమ్ము అనేది మన శరీరంలోని ఒక సహజ రక్షణ చర్య. ముక్కులోకి దుమ్ము, అలెర్జీ కారకాలు, బ్యాక్టీరియా లేదా వైరస్‌లు ప్రవేశించినప్పుడు, వాటిని బయటకు పంపడానికి శరీరం తుమ్ము ద్వారా స్పందిస్తుంది. అంటే, తుమ్మడం అనేది శరీరం పనిచేస్తున్న సంకేతమే తప్ప, తప్పనిసరిగా బలహీనతకు గుర్తు కాదు. 1. అలెర్జీలు.. ఇదే అత్యంత సాధారణ కారణం. దుమ్ము, పుప్పొడి (పోలెన్), పెంపుడు జంతువుల వెంట్రుకలు, చలి గాలి, ఇవన్నీ తుమ్ములను ప్రేరేపిస్తాయి. 2. వాతావరణ మార్పులు.. ఒక్కసారిగా చలి నుంచి వేడికి లేదా వేడి నుంచి చలికి మారితే ముక్కులోని నరాలు స్పందించి తుమ్ములు వస్తాయి. 3. సైనసైటిస్ లేదా ముక్కు సమస్యలు.. సైనస్ ఇన్‌ఫెక్షన్, ముక్కులో వాపు ఉండటం వల్ల కూడా తుమ్ములు ఎక్కువవుతాయి. 4. వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. జలుబు, ఫ్లూ మొదలైనవి ఉన్నప్పుడు తుమ్ములు సహజం. 5. కాలుష్యం, రసాయన వాసనలు.. పెర్ఫ్యూమ్స్, సిగరెట్ పొగ, కెమికల్స్ కూడా తుమ్ములకు కారణం కావచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇది కొంతవరకు నిజమే. తరచూ తుమ్మడం అనేది ఎక్కువగా అలెర్జీ లేదా పర్యావరణ కారణాల వల్లే జరుగుతుంది. బలహీనమైన ఇమ్యూనిటీ ఉన్నవారికి సాధారణంగా.. తరచూ జలుబులు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా రావడం, గాయాలు మానడానికి ఎక్కువ సమయం పడటం, నిరంతర అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి.కేవలం తుమ్ములే ఉన్నాయంటే అది ఇమ్యూనిటీ తక్కువగా ఉందని చెప్పలేం. కానీ, తరచుగా తుమ్మడం, పునరావృత జలుబు, గొంతు నొప్పి, అలసట లేదా తరచుగా అనారోగ్యాలు రావడం బలహీనమైన రోగనిరోధక వ్యవస్థకు సంకేతాలు. రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్నప్పుడు, శరీరం బాహ్య అలెర్జీ కారకాలు, వైరస్లతో సమర్థవంతంగా పోరాడలేకపోతుంది. అందువల్ల, లక్షణాలు పదేపదే సంభవిస్తాయి.



# మెంతులతో ఆరోగ్య సమస్యలకు సహజ పరిష్కారం

శరీరానికి అవసరమైన మెగ్నీషియం, ఐరన్, ఫైబర్ వంటి పోషకాలు లోపిస్తే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. మందులు వాడకుండానే సహజంగా ఈ లోపాలను తగ్గించుకునేందుకు మెంతులు ఉపయోగకరమని వైద్యులు తెలిపారు. మెంతులను నానబెట్టి తాగడం, ఇంగువ, ఖర్జూరంతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, పీరియడ్స్ నొప్పులు తగ్గడంతో పాటు చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. డయాబెటిస్‌కు మెంతి పొడిని తరచుగా ఆహార నిర్వహణలో భాగంగా సిఫార్సు చేస్తారు. మెంతులు కార్బోహైడ్రేట్ శోషణను నెమ్మదిస్తాయి మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. మెంతి గింజలను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల వైద్య మార్గదర్శకత్వంలో తీసుకుంటే ప్రీడయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనం చేకూరుతుంది.



# బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో సౌకర్యాలు పెంచాలి

**హైదరాబాద్ :** ఎంతో ప్రసిద్ధి చెందిన బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య కు అనుగుణంగా సౌకర్యాలను పెంచాల్సిన అవసరం ఉందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వెనుక 4.21 కోట్ల రూపాయల వ్యయంతో జీ ప్లస్ త్రీ పద్ధతిలో చేపట్టిన కిచెన్, డైనింగ్ హాల్ భవన నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా ఎల్లమ్మ అమ్మవారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భవన నిర్మాణ పనుల గురించి అధికారులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. గ్రౌండ్ లో వాహనాల పార్కింగ్, మొదటి అంతస్తులో కిచెన్, రెండు, మూడు ఫ్లోర్ లలో డైనింగ్ హాల్ ఏర్పాటు చేసేలా భవనం డిజైన్ చేసినట్లు అధికారులు వివరించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 2014 లో తాను ఎమ్మెల్యే గా వచ్చిన తర్వాత నే. అమ్మవారి ఆలయం వద్ద అనేక అభివృద్ధి పనులు చేపట్టడం, భక్తులకు సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఆయన వివరించారు. గతంలో అమ్మవారి కళ్యాణం ఆలయం లోపల పరిమితి సంఖ్య కలిగిన భక్తుల సమక్షంలో జరిగేదని, తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత ఆలయం ముందు, పక్కన భారీ రేకుల షెడ్డులను



నిర్మించడం జరిగిందని చెప్పారు. ఆలయం బయట కళ్యాణం నిర్వహిస్తున్న నాటి నుండి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. దాదాపు 7 నుండి 8 లక్షల మంది వరకు భక్తులు అమ్మవారి కల్యాణానికి వస్తున్నారని అన్నారు. ఆలయం వద్ద రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులు చేపట్టడం, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య, ఆలయ ఆదాయం కూడా పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో ఆదివారం, మంగళవారం, శుక్రవారం రోజులలో 30 వేల మంది వరకు భక్తులు వచ్చే వారని, ప్రస్తుతం లక్ష మంది వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారని తెలిపారు. ఆలయం వద్ద వివిధ రకాల పూజా సామగ్రి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వారికోసం బోనం కాంప్లెక్స్ వద్ద షాపులను దాతల సహకారంతో నిర్మించి ఉచితంగా కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆలయం సమీపంలో మల్టి లెవెల్ పార్కింగ్ భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పారు. ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధులు విడుదల చేయకపోవడం తో పనులు నిలిచిపోయాయని అన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భక్తుల సంఖ్య ను దృష్టిలో ఉంచుకొని ఆలయం వద్ద టాయిలెట్స్ సంఖ్య ను కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఈఓ శంకర్, హైమావతి, అమీర్ పేట సర్కిల్ ఆఅ సుజాత, ఆఇ మహేష్, టూరిజం ఆఇ హన్మంత రెడ్డి, ఎలెక్ట్రికల్ ఆఇ సుధీర్, శానిటేషన్ ఆఇ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, పీయూష్ గుప్తా, వనం శ్రీనివాస్, కుమార్, సీనియర్ సిటీజన్స్ పార్థసారధి, రాజేష్ ముదిరాజ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, శ్రీనివాస్ గౌడ్, వేణుగౌడ్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవితో కొండా సురేఖ భేటీ

**హైదరాబాద్ :** మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కలిశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న చిరు ఇంటికి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. తన వెంట తీసుకువచ్చిన ఆంజనేయుడి చిత్ర పటాన్ని ఆయనకు బహూకరించారు. కొండా సురేఖ తన కుమార్తె సుస్మితతో కలిసి మెగాస్టార్ ఇంటికి వెళ్లడం గమనార్హం. అయితే ఆమె ఎందుకు చిరంజీవిని కలిశారు అనేది మాత్రం వెల్లడించలేదు. పైగా ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మంత్రి కొండా సురేఖ.. కేంద్ర మాజీమంత్రి అంటూ మెగాస్టార్ చిరంజీవిని సంబోధించడం గమనార్హం. చిరంజీవిని కలిసిన కొండా సురేఖ .. ఆయనకు ఇష్టమైన ఆంజనేయస్వామి చిత్రపటాన్ని అందించారు. ఆ తర్వాత కొద్దిసేపు చిరంజీవితో భేటీ అయ్యారు. కొండా సురేఖ వెంట ఆమె కూతురు కొండు సుస్మిత కూడా ఉన్నారు. చిరంజీవితో భేటీ అయిన వీడియో, ఫోటోలను మంత్రి తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇక అదే పోస్ట్‌లో చిరంజీవిని ఆమె మాజీ కేంద్రమంత్రి అంటూ పేర్కొనడం ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది. గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరంజీవి.. ఆ తర్వాత తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి.. రాజ్యసభకు ఎన్నికై కేంద్రమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్న చిరంజీవి.. తాను ఇక నుంచి రాజకీయాల్లోకి తిరిగి వచ్చే ప్రసక్తి లేనేలేదని ఇప్పటికే గతంలో పలుమార్లు క్లారిటీ కూడా ఇచ్చారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో



ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన కొండా సురేఖ.. చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసి భేటీ కావడం వెనుక ఏదైనా కారణం ఉందా అనే అనుమానాలు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. అయితే చిరంజీవి మాత్రం రాజకీయాల్లోకి రారని సంబంధిత వర్గాలు ఇప్పటికే కుండబద్ధలు కొట్టి చెప్పేశాయి. ఇక చిరంజీవిని కొండా సురేఖ కలిసిన ఫోటోలు, నెట్టింట వైరల్ కావడంతో నెటిజన్లు రకరకాల కారణాలు చెబుతున్నారు. ఇటీవలె రామ్ చరణ్–ఉపాసన దంపతులకు కవల పిల్లలు జన్మించిన సంగతి తెలిసిందే. అయితే దానికి సంబంధించి కొండా సురేఖ శుభాకాంక్షలు చెప్పేందుకు వెళ్లారని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు.. చిరంజీవికి కొండా సుస్మిత ఫ్యాన్ అని.. అందుకే ఆయనను కలిసేందుకు తన తల్లితో కలిసి వెళ్లారని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**కోరుట్ల :** నియోజకవర్గంలోని మెట్ పెల్లి మండలం బండ లింగపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్య బోధన విధానం, విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజన పథకం అమలు,మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల పాఠ్యంశాల్లోని సెలబస్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారితో పాఠాలు చదివించి వారి భోదన స్థితి గతులను ప్రత్యేకంగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. పదవ తరగతి మ్యాథ్స్ సబ్జెక్టు నోట్ బుక్‌లను పరిశీలించారు. గణితం విషయంలో పిల్లలు కొంచెం వెనుకంజలో ఉన్నారని ఇంకా పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని,పదో తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేసి ప్రోత్సాహించారు. అనంతరం ఎంపీపీఎస్ పాఠశాలలోని 3వ తరగతి ఎఫ్ ఎల్ ఎన్ పై పలు ప్రశ్నలు అడిగారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల



సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలి, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించే విధంగా చూడాలి, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు సకాలంలో చేయాలి. ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందే విధంగా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్,జిల్లా విద్యాధికారి కె.రాము, ఎంఈవో చంద్ర శేఖర్,మండల తహసిల్దార్ నీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవందాన్ గ్రూప్ జిల్లా కో ఆర్డినేటర్‌గా బోదాసు నర్సయ్య

**కోరుట్ల :** జీవందాన్ గ్రూప్ సేవా సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ గా బోదాసు నర్సయ్య ను రాష్ట్ర కో ఆర్డిటర్ రాజ్ పాల్, జీవందాన్ గ్రూప్ ఆదేశాల మేరకు నియమించారు. మంగళవారం కోరుట్ల పట్టణంలో నర్సయ్య ను ఆయన శాలువాతో సత్కరించి ఐడి కార్డును అందజేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్ జీ ఓ సంస్థ ద్వారా జీవందాన్ గ్రూప్ సేవా సంస్థ, ఉత్తర ప్రదేశ్ లోని సి ఈ ఓ సునీల్ దత్ శర్మ 2019 సంవత్సరంలో స్థాపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కో ఆర్డినేటర్ మాట్లాడుతూ, ఈ సంస్థ వివిధ రాష్ట్రాల్లోని పెద్దలకు, పిల్లలకు, మద్య తరగతి వారికి చాలా రకాలుగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ సంస్థలోని ముఖ్య ఉద్దేశం దానం చేయడం అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇంటి నుండి వివిధ రకాల ప్రాజెక్టులో పని చేయించడం, వారికి ప్రాజెక్ట్ కు తగిన పారితోషకం ఉంటుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జీవందాన్ గ్రూప్ సేవా సంస్థ సభ్యులు నిజామాబాద్ నగర కో ఆర్డినేటర్ గాజనబోయిన గంగాధర్, భూక్యా నామ్దేవ్ నాయక్, మహమ్మద్ ఆయుబ్ ఖాన్, ఇందూరి నరేష్, దుంక అంజయ్య, హారిక, బోదాసు సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల :** సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) డెలివరీ గడువులోగా పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు సీఎంఆర్ డెలివరీపై రైస్ మిల్లుల యజమానులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 2024?25 ఖరీఫ్ సీజన్, 2024-25 రబీ సీజన్ కు మిల్లుల వారీగా వారికి కేటాయించిన ధాన్యం, డెలివరీ చేయకుండా పెండింగ్ లో ఉన్న ధాన్యం వివరాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైస్ మిల్లుల వారీగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా గడువులోగా పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మిల్లర్లు నిబంధనల ప్రకారం సీఎంఆర్‌ను సమయానికి డెలివరీ చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారుఖరీఫ్ 2024-25 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 16-02-2026 చివరి తేదీ అని, రబీ 2024-25 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 28-02-2026 చివరి తేదీ అని వెల్లడించారు. జిల్లాకు కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయడం మిల్లర్లు బాధ్యతగా భావించాలని సూచించారు. గత అనుభాలను దృష్టిలో ఉంచుకుని వచ్చే సీజన్ లో లక్ష్యాన్ని సమర్థవంతంగా చేరుకునేలా ముందుచూపుతో వ్యవహరించాలని ఆదేశించారు సమావేశంలో ఇంచార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాబాయి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ

## గద్వాల కాంగ్రెస్‌లో గందరగోళ పరిస్థితి

**జోగులాంబ గద్వాల :** మున్సిపల్ ఎన్నికల వేళ గద్వాల కాంగ్రెస్‌లో గందరగోళ పరిస్థితి నెలకొంది. జోగులాంబ గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో సీట్ల పంపకాల వ్యవహారం కొలిక్కి రావడంతో.. 37 వార్డులకుగాను 7 సీట్లను సరిత తిరుపతయ్య వర్గం, 30 సీట్లు ఎమ్మెల్యే బండ్ల వర్గానికి కేటాయించారు. అయితే ముందుగానే నేడు ఉదయం ఎమ్మెల్యే బండ్ల వర్గానికి మొత్తం 37 వార్డులకుగాను అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బీ ఫాంలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వర్గానికి చెందిన అభ్యర్థులంతా అధికారులకు భీ ఫామ్‌లను సమర్పించారు. ఇదిలా ఉంటే మరోవైపు సరితా తిరుపతయ్య వర్గం తమకు అధిష్టానం 7 వార్డులను కేటాయించిందంటూ బీ ఫామ్‌లతో దర్శనమిచ్చారు. కాగా ఆ 7 వార్డులకు ఇప్పటికే ఎమ్మెల్యే బండ్ల వర్గానికి చెందిన అభ్యర్థులు బీ ఫామ్‌లు సమర్పించారు. ఇలా ఒకేసారి 7 వార్డులకు రెండు వర్గాలకు కాంగ్రెస్ బీ ఫామ్‌లు ఇవ్వడం పట్ల గందరగోళ పరిస్థితి నెలకొంది. రెండు వర్గాలకు చెందిన వ్యక్తుల్లో ఇంతకీ ఎవరి బీ ఫామ్‌లు చెల్లుతాయనేది తెలియాల్సి ఉంది.

## బీజేపీ ఎంపీ అరవింద్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**బీజేపీ కార్యకర్త**

**నిజామాబాద్ :** జగిత్యాల మున్సిపాలిటీ బీజేపీలో ముసలం చెలరేగింది. ఎంపీ అరవింద్ ఓటమి జగిత్యాల నుండే ప్రారంభం అంటూ బీజేపీ నేతలు తేగేసి చెప్పారు. ఈ లుచ్చా గాళ్లకు భయపడే ప్రసక్తే లేదు.. ఉరికించి తంతామని హెచ్చరించారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నక్సలైట్ల తూటాలకు భయపడకుండా బీజేపీ కోసం పని చేస్తే టికెట్ ఇవ్వలేదని కార్యకర్త ఆవేదనవ్యక్తం చేసారు. రూ.5 లక్షలకు టికెట్లు అమ్ముకున్నారంటూ.. బీజేపీ ఎంపీ అరవింద్, నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. 40 సంవత్సరాలు నుండి మా నాన్న, అమ్మ, నేను బీజేపీ పార్టీకే పనిచేస్తున్నాం. అలాంటిది కండువా కూడా కప్పుకొని వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారు అంటూ కంటతడి పెట్టారు. సీనియర్ నేతలకు టికెట్ రాకపోవటంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జిల్లాకు వచ్చే నేతలను ఉరికించి కొడతామని వార్నింగ్ ఇచ్చారు. తాడో పేడో తేల్చుకుంటామని ఎంపీ అరవిందుకు మాస్ వార్నింగ్ ఇచ్చారు.

## పెళ్లి కావడం లేదని ఆత్మహత్య

**హైదరాబాద్ :** తల్లిపై ఉన్న ప్రేమ, బాధ్యత ఒకవైపు.. తన వివాహం కావడం లేదనే వేదన మరోవైపు.. ఆ యువతిని తీవ్రమైన ఒత్తిడికి గురిచేశాయి. తల్లికున్న వైకల్యం కారణంగా తన వివాహం జరగడం లేదని భావించిన ఓ యువతి మనస్తాపానికి లోనై ప్రాణాలు తీసుకుంది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.మేడ్చల్ జిల్లా కండ్లకోయకు చెందిన తోష్నివాల్ విజయలక్ష్మి అనే 26 ఏళ్ల యువతి ఒక ఐటీ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా చేస్తోంది. ఆమెకు చిన్నతనంలోనే తండ్రి చనిపోయారు. మరోవైపు మతిస్థిమితం లేని తల్లి సరస్వతి బాధ్యతలు విజయలక్ష్మి చూసుకునేది. వీరు కూకట్‌పల్లి పరిధిలోని మైత్రినగర్‌లో నివాసం ఉంటున్నారు.ఐటీ ఉద్యోగిని విజయలక్ష్మికి ఇటీవల పెళ్లి సంబంధాలు వచ్చాయి. అయితే, తన తల్లి పరిస్థితినిని వివరించడంతో పాటు, ఎవరూ ఆమెను చూసుకునేవారు లేరని, పెళ్లి తర్వాత కూడా తనతోనే ఉంటుందని పెళ్లి సంబంధాల సమయంలో చెప్పేది. అయితే, ఆమె తల్లి కూడా తమ వద్దే ఉండటానికి ఎవరూ ఒప్పుకోలేదు. దాంతో పెళ్లి సంబంధాలు రద్దు అవుతూ వస్తున్నాయి. తల్లి అనారోగ్యం కారణంగా తనకు పెళ్లి సంబంధాలు కుదరకపోవడం, తనకు వివాహం కావడం లేదని ఆమె మనోవేదనకు గురైంది. తల్లికి అన్నీ తానై సేవలు చేస్తున్నప్పటికీ, తన భవిష్యత్తు గురించి ఆలోచించి కుంగిపోయింది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లింది, కానీ ఎంతకీ తిరిగి రాలేదు.విజయలక్ష్మి అదృశ్యంపై ఆమె బంధువు అభిషేక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం హుసేన్‌సాగర్‌లో ఒక యువతి మృతదేహం తేలిందని లేక్ పోలీసులు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఆ మృతదేహం టెకీ విజయలక్ష్మిదేనని నిర్ధారించారు. తల్లి కోసం ఎంతో తపించిన యువతి చివరకు తల్లి అనారోగ్యమే తన పెళ్లికి అడ్డంకిగా మారిందని, తనతో పాటు ఆమె ఉండేందుకు ఎవరూ ఒప్పుకోవడం లేదని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా అందరినీ కలిచివేసింది

## కంటోన్మెంట్ బోర్డు విలీనం అంశంపై రేణుకా చౌదరితో భేటీ అయిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**హైదరాబాద్ :** మంగళవారం కేంద్ర మాజీ మంత్రి , రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బంజారా హిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డుకు 6 ఏళ్ళ నుంచి ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడాన్ని నిరసిస్తూ,జీహెచ్ఎంసి అభివృద్ధితో పోల్చుకుంటే 30 ఏళ్ళు వెనుకబడ్డ కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం నామినేటెడ్ వ్యవస్థను రద్దుచేసి బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ తాను చేసిన రిలే నిరహార దీక్షకు వచ్చిన స్పందనను తెలియజేసి బోర్డు విలీనానికి తమవంతు ప్రయత్నం చేయాలని రిప్రజెంటేషన్ అందజేశారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ చేస్తున్న పోరాటానికి రేణుకా చౌదరి తన వంతు మద్దతు ఉంటుందని తెలిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాల్సిన ఆవశ్యకత గురించి రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ప్రత్యేకంగా కలిసి మాట్లాడుతానని చెప్పారు.

## మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు దూకుడు పెంచిన బీజేపీ

**హైదరబాద్ :** తెలంగాణ లో జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు బీజేపీ దూకుడు పెంచింది. పార్టీ అగ్ర నేతలు పార్టీ ప్రచారానికి వస్తున్నారు. బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వస్తున్నారు. ఈ నెల 7 న మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, 8 న కేంద్ర హోం మంత్రి అమిత్ తెలంగాణ పర్యటన ఖరారయింది. నితిన్ నబిన్ బుధవారం మహబూబ్నగర్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. మధ్యాహ్నం 1 గంటకు శంషాబాద్ విమానాశ్రయంకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు శంషాబాద్ నుండి మహబూబ్ నగర్ కు చేరుకుంటారు. తిరిటి సాయంత్రం సాయంత్రం 5:45 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీ కి వెళ్లనున్నారు.

## బిజినెస్

### వాట్సాప్‌కు సుప్రీంకోర్టు వార్నింగ్



దిగ్గజ టెక్ సంస్థ మెటాపై (ఓవబిజీ) సుప్రీంకోర్టు సీరియస్ అయింది. భారత చట్టాలను పాటించకపోతే దేశం విడిచి వెళ్లిపోవచ్చంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. వాట్సాప్ గోప్యతా విధానంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వాట్సాప్ మాతృసంస్థ మెటాను సీజేఐ జస్టిస్ సూర్యాకాంత్ తీవ్రంగా హెచ్చరించారు.' మా దేశ ప్రజల గోప్యతతో మీరు ఆటలాడలేరు. మా డేటాలో సింగిల్ డిజిట్ కూడా పంచుకునేందుకు మేము అనుమతించమని స్పష్టం చేశారు. భారత చట్టాలను పాటించడం ఇష్టం లేకపోతే ఈ దేశం విడిచిపెట్టవచ్చని సీరియస్ కామెంట్స్ చేశారు. వాట్సాప్ 2021 గోప్యతా విధాన నవీకరణను పరిశీలిస్తూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (అఅఎ) నవంబర్ 2024లో జారీ చేసిన ఉత్తర్వుల నుండి ఈ వివాదం తలెత్తింది. మార్కెట్‌లో తన ఆధిపత్యాన్ని ఉపయోగించి వినియోగదారులను కొత్త గోప్యతా విధానాన్ని తప్పనిసరిగా అంగీకరించేలా వాట్సాప్ ఒత్తిడి తీసుకువచ్చిందని సీసీఐ పేర్కొంది. వాట్సాప్ మెసేజింగ్ సేవలను కొనసాగించాలంటే మెటా ఇతర ప్లాట్‌ఫార్మ్‌లతో డేటా పంచుకోవడానికి అనుమతి ఇవ్వాల్సిందేనని వినియోగదారులకు తెలిపిందని సీసీఐ ఆక్షేపించింది. ఈ చర్య పోటీ చట్టానికి విరుద్ధమని భావించి రూ.213 కోట్ల జరిమానా విధిస్తూ ఆదేశించింది. ఈ ఉత్తర్వును మెటా, వాట్సాప్ 2025 జనవరిలో సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. 2025 నవంబర్‌లో న్యాయ ట్రైబ్యునల్ వాట్సాప్ డేటా షేరింగ్‌పై ఐదేళ్ల నిషేధాన్ని రద్దు చేసింది. అయితే రూ.213 కోట్ల జరిమానాను మాత్రం యథాతథంగా ఉంచింది. తాజాగా ఇవాళ విచారణ జరిపిన ధర్మాసనం మెటా తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది.

### స్మార్ట్‌ఫోన్ల విక్రయాల విలువలో యాపిల్‌కు 28% వాటా



దేశీయంగా గతేడాది విక్రయమైన స్మార్ట్‌ఫోన్ల మొత్తం విలువలో 28% వాటా అమెరికాకు చెందిన ఐఫోన్ల సంస్థ యాపిల్‌కు దక్కింది. 2024లో ఈ వాటా 23 శాతమే. అమ్ముడైన ఐఫోన్ల సంఖ్యా పరంగా చూసుకుంటే, ఏడాది వ్యవధిలో పెద్ద మార్పేమీ లేదు. అయితే ఖరీదైన ఐఫోన్ల విక్రయాలు పెరగడమే, విలువలో యాపిల్ వాటా అధికమవ్వడానికి కారణం. 'ఖరీదైన హైఎండ్ స్మార్ట్‌ఫోన్ల కొనుగోలుపై భారత్‌లో పెరుగుతున్న ఆసక్తికి దర్పణమే ఈ గణాంకాలు అని' మార్కెట్ పరిశోధనా సంస్థ కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ పేర్కొంది. ఐఫోన్ 16 శ్రేణి విక్రయాలు పెరగడం యాపిల్‌కు కలిసొచ్చింది. రిటెయిల్ విక్రయ శాలల్లో 40% రుణంపైనే అమ్ముడవుతున్నాయి. రూ.30,000 అంతకంటే విలువైన ఫోన్లలో మూడింట రెండొంతులు రుణంపైనే కొనుగోలు చేస్తున్నారు. అధిక విలువ కలిగిన మోడళ్లు కొనేందుకు రుణాలూ కారణమవుతున్నాయి. రూ.30,000 కంటే అధిక విలువ కలిగిన స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు 11% పెరిగాయి. మొత్తం స్మార్ట్‌ఫోన్ల విక్రయాల్లో వీటివాటా 22%. నీ ఫోల్డబుల్ మోడళ్లలో శామ్‌సంగ్‌దే అగ్రస్థానం. సంఖ్యాపరంగా 88% ఈ కంపెనీవే.

# దేశీయ కరెన్సీ సరికొత్త జోరు..
# భారీగా పెరిగిన రూపాయి విలువ



అంతర్జాతీయ మార్కెట్లో ఒడిదుడుకులు, డాలర్ బలపడటం వంటి కారణాలతో కొంత కాలంగా నెల చూపులు చూసిన రూపాయి విలువ ఈ రోజు భారీగా పెరిగింది. భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశీయ కరెన్సీకి కొత్త ఊపిరి పోసింది. మంగళవారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే 119 పైసలు పెరిగి 90.30 వద్ద స్థిరపడింది. అమెరికా విధిస్తున్న సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి 90.30 వద్ద ప్రారంభమైంది. ఇది సోమవారం నాటి ముగింపు (91.49) కంటే 119 పైసలు ఎక్కువ. సుంకాల తగ్గింపుతో అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ బలోపేతం కావడంతో, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తిరిగి భారతీయ మార్కెట్లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. ఈ సానుకూల వార్తతో దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా భారీ లాభాల్లో ఉన్నాయి. సెన్సెక్స్ 2,138 పాయింట్లు (2.62%), నిఫ్టీ 607 పాయింట్లు (2.42%) మేర పెరగడంతో రూపాయి విలువ కూడా పెరుగుతున్నట్లు అంచనా వేస్తున్నారు. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులపై ఫిన్రెక్స్ ట్రెజరీ అడ్వైజర్స్ ఎల్ఎల్పి గ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలీ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గడం భారతీయ ఎగుమతిదారులకు అంతర్జాతీయ స్థాయిలో గొప్ప ఆధిక్యాన్ని అందిస్తుంది" అని తెలిపారు. దాదాపు 9 నెలల నిరీక్షణ తర్వాత వచ్చిన ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..
# రాజ్యసభలో జేపీ నడ్డా కీలక ప్రకటన



గత 9 నెలలుగా నెలకొన్న వివాదానికి తెరదించుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎక్స్ వేదిక సంచలన ప్రకటన చేశారు. భారత్-అమెరికా మధ్య ట్రేడ్ ఒప్పందం కుదిరిందని, భారత్ నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే వస్తువులపై 18 శాతం టారిఫ్స్ మాత్రమే విదిస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో భారత, అమెరికా వ్యాపార వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని నింపగా.. భారత పార్లమెంట్‌లో మాత్రం ప్రతిపక్షాల నిరసనకు దారి తీసింది. భారత్- అమెరికా మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి, రాజ్యసభ పక్ష నేత జేపీ నడ్డా రాజ్యసభ వేదికగా స్పందించారు. ఈ ఒప్పందానికి సంబంధించి ప్రభుత్వం త్వరలోనే ఉభయ సభల్లోనూ సుమోటో ప్రకటన చేయడమే కాకుండా, దానిపై సమగ్ర చర్చకు కూడా సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. సాయంత్రం తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల తగ్గింపు గురించి, ప్రధాని మోడీని తన 'నిజమైన మిత్రుడు' అని పేర్కొంటూ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్లను నడ్డా ప్రస్తావించారు. దీనికి ప్రతిస్పందనగా ప్రధాని మోడీ కూడా ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతూ, వాణిజ్య సంబంధాల బలోపేతం పై ట్వీట్ చేశారని ఆయన సభకు వివరించారు. ప్రభుత్వం అన్ని వివరాలను బహిర్గతం చేయడానికి, చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్, ఇండి కూటమి సభ్యులు సభలో ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా జేపీ నడ్డా విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు వారి నిరాశను ప్రతిబింబిస్తున్నా యని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే ఒప్పందంలోని ప్రతి చిన్న అంశాన్ని ప్రభుత్వం నేడు సభ ముందు ఉంచుతుందని, కాబట్టి ప్రతిపక్షాలు సహకరించాలని ఆయన కోరారు.

# గుజరాత్ కలకు ఢిల్లీ అడ్డుపడేనా..
# ఆర్సీబీతో తలపడేది ఎవరు?



మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆసక్తికర పోరుకు మరికాసేపట్లో తెరలేవనుంది. గత మూడు సీజన్లలో రన్నరప్‌తోనే సరిపెట్టుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ తొలిసారి నాకౌట్‌కు దూసుకొచ్చిన గుజరాత్ జెయింట్స్ మధ్య బిగ్ ఫైట్ జరుగనుంది. లీగ్ దశలో రెండుకు రెండు మ్యాచుల్లో ఢిల్లీపై గుజరాత్‌దే పైచేయి. కానీ, ఆఖరి మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌ను చిత్తు చేసిన జెమీమా రోడ్రిగ్స్ బృందం ఈసారి ప్రతీకార విజయంతో ఫైనల్లో అడుగుపెట్టాలనుకుంటోంది. మరోవైపు ఆష్లీ గార్డ్‌నర్ జట్టు మాత్రం తగ్గేదేలే అంటోంది. సో.. ఎలిమినేటర్‌లో గెలిచి.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడేది ఎవరు? అనేది ఉత్కంఠ రేపుతోంది. గత సీజన్లలో ఏకపక్ష మ్యాచ్‌లకు భిన్నంగా జరుగుతున్న నాలుగో సీజన్‌లో రెండే రెండు మ్యాచ్‌లు మిగిలాయి. లీగ్ దశలో నువ్వానేనా అన్నట్టు తలపడిన గుజరాత్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఎలిమినేటర్ పోరుకు సిద్ధమయ్యాయి. ఆఖరి ఓవర్ వరకూ పోరాడి.. రెండుసార్లు స్వల్ప తేడాతో గుజరాత్ చేతిలో ఓడిన ఢిల్లీ.. ఈసారి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఉంది. గత మూడు సీజన్లలో ఒక్కసారి కూడా ఫైనల్ ఆడని గుజరాత్ జట్టు ఈసారి విదేశీ స్టార్ల మెరుపులతో నాకౌట్ వరకూ వచ్చింది. ఢిల్లీని ఓడించిందంటే తొలిసారి టైటిల్ పోరులో తలపడుతుంది. నాలుగో సీజన్‌ను ఘనంగా ఆరంభించిన గుజరాత్ జెయింట్స్ వరుసగా రెండు విజయాలతో ప్రత్యర్థులను భయపెట్టింది. కానీ, ఆ తర్వాత వరుస ఓటములతో ప్లే ఆఫ్స్‌లో వెనకబడింది. అనంతరం ఢిల్లీపై, యూపీ, ముంబై ఇండియన్స్‌ను ఓడించిన గుజరాత్ రేసులోకి వచ్చింది. హ్యాట్రిక్ ఓటముల నుంచి తేరుకున్న ఢిల్లీ క్యాపిటల్స్‌ఢ అదిరే ఆటతో ప్లే ఆఫ్స్ బరిలో నిలిచింది. చివరి లీగ్ మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌పై 5 వికెట్ల తేడాతో గెలిచిన ఢిల్లీ.. 8 పాయింట్లతో ఎలిమినేటర్‌కు అర్హత సాధించింది. లీగ్ దశలో రెండు పర్యాయాలు ఛేదనలోనే ఢిల్లీపై గుజరాత్ నెగ్గింది. తొలి మ్యాచ్‌లో 205 పరుగులు చేసిన గార్డ్‌నర్ సేన ప్రత్యర్థిని 201కే కట్టడి చేసింది. ఇక రెండో గేమ్‌లోనూ అంతే. 174 పరుగుల ఛేదనలో నిక్కీ ప్రసాద్, స్నేహ్ రానా మెరుపులతో గెలిచినంత పనిచేసిన ఢిల్లీ అనూహ్యంగా 3 పరుగులతో మ్యాచ్ చేజార్చుకుంది.

**ఇరుజట్లకు కీలకం వీళ్లే..**

గుజరాత్ జెయింట్స్ బలం సోఫీ డెవినె. ఈ ఆల్‌రౌండర్ బ్యాటుతో, బంతితో విశేషంగా రాణిస్తోంది. 8 మ్యాచుల్లో 237 రన్స్ చేసిన డెవినె 17 వికెట్లతో పర్పుల్ క్యాప్ రేసులో ఉంది. మిడిల్, డెత్ ఓవర్లలో పరుగులను నియంత్రిస్తూ గుజరాత్‌ను గెలిపిస్తోంది వెటరన్. అనుష్క శర్మ, బేత్ మూనీ, భారతి ఫుల్‌మాలి, తనూజ కన్వర్ బ్యాటింగ్‌లో కీలకం కానున్నారు. బౌలింగ్ విషయానికొస్తే రేణుకా సింగ్, స్పిన్నర్లు రాజేశ్వరీ గైక్వాడ్, వరేహం మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. ఢిల్లీ జట్టును మాత్రం నిలకడ లేమి వేధిస్తోంది. ప్రధాన పేసర్ మరిజానే కాప్ వరుసగా విఫలమైనా చివరి లీగ్ మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌పై సంచలన బౌలింగ్ చేసింది. ఓపెనర్లు షఫాలీ వర్మ, లీజెల్లీ లీలు శుభారంభాలు ఇస్తుండడం, డేంజరస్ లారా వొల్వార్డ్ గత మ్యాచ్‌లో 47తో ఫామ్‌లోకి రావడం ఆ జట్టుకు ప్లస్ అవుతోంది. కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్, నిక్కీ ప్రసాద్, స్నేహ్ రానాలు ఆఖర్లో దంచేశారంటే.. గుజరాత్‌పైనే హ్యాట్రిక్ తీసిన నందిని శర్మ(14 వికెట్లు), శ్రీ చరణి(14 వికెట్లు) ఈసారి చెలరేగితే ఢిల్లీని ఆపడం కష్టమే.

### శ్రీలంకకు షాకిచ్చిన పసికూన!



టీ20 ప్రపంచకప్-2026 సన్నాహక మ్యాచ్‌లో ఒమన్ శ్రీలంకకు ఊహించని షాకిచ్చింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించి లంక-'ఎ' జట్టును ఐదు వికెట్ల తేడాతో ఓడించింది. కాగా భారత్- శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7న వరల్డ్‌కప్ టోర్నీ ఆరంభంకానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం నుంచి వార్మప్ మ్యాచ్‌లు మొదలయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం శ్రీలంక-'ఎ' జట్టు మంగళవారం ఒమన్‌తో తలపడింది. కొలంబో వేదికగా టాస్ గెలిచిన శ్రీలంక తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, ఒమన్ బౌలర్ల ధాటికి తాళలేక 145 పరుగులకే పరిమితమైంది. టాపార్డర్‌లో ఓపెనర్ సినెత్ జయవర్ధన (9), వన్‌డౌన్ బ్యాటర్ పులిందు పెరెరా (9) విఫలం కాగా.. మరో ఓపెనర్ దుల్‌నిత్ సిగెర (20) ఫర్వాలేదనిపించాడు. మిగిలిన వారిలో గుణశేఖర (21), వనుజ సహాన్ (29) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి శ్రీలంక 145 పరుగులు చేసింది. ఒమన్ బౌలర్లో షా ఫైజల్, షకీల్ అహ్మద్, జె ఒడెరా రెండేసి వికెట్లు పడగొట్టగా.. నదీం ఖాన్ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు.

అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఒమన్ 18 ఓవర్లలో కేవలం ఐదు వికెట్లు కోల్పోయి 146 పరుగులు సాధించింది. ఓపెనర్ ఆమీర్ కలీమ్ (47 బంతుల్లో 80) ఒంటిచేత్తో జట్టును గెలిపించాడు. అతడికి తోడుగా వికెట్ కీపర్ బ్యాటర్ వినాయక్ శుక్లా (24 బంతుల్లో 39 నాటౌట్) రాణించాడు. మిగిలిన వాళ్లంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం అయ్యారు. లంక బౌలర్లలో వనుజ సహాన్ మూడు వికెట్లు కూల్చగా.. కెప్టెన్ లాహిరు సమరకూన్, కవిజ గమేజ్ చెరో వికెట్ దక్కించుకున్నారు.

## స్పోర్ట్స్

### రీ ఎంట్రీలో అదరగొట్టిన తెలుగోడు..
### టీ20 వరల్డ్‌కప్ వార్మప్ మ్యాచ్‌లో భారత్-ఏ ఘన విజయం



టీమిండియా యువ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ రీ ఎంట్రీలోనే తన ప్రతిభను చాటుకున్నాడు. శస్త్రచికిత్స కారణంగా ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు దూరమైన ఈ ఎడమచేతి బ్యాట్స్‌మన్ ఇప్పుడు పూర్తిస్థాయి మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించి మైదానంలోకి అడుగుపెట్టాడు. టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌ల్లో భాగంగా భారత్-ఏ జట్టు తరఫున యూఎస్ఏపై బరిలోకి దిగిన తిలక్ వర్మ చురుకైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. అతని ప్రదర్శన భారత జట్టుకు మంచి సంకేతంగా మారింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన తిలక్ వర్మ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. కేవలం 24 బంతుల్లోనే 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 38 పరుగులు సాధించాడు. ముఖ్యంగా షాట్ల ఎంపిక, స్ట్రైక్ రొటేషన్‌లో అతని నైపుణ్యం స్పష్టంగా కనిపించింది. గాయానంతరం ఎలాంటి అసౌకర్యం లేకుండా బ్యాటింగ్ చేయడంతో పాటు ఫీల్డింగ్‌లోనూ చురుకుగా కదిలి తన ఫిట్‌నెస్‌పై సందేహాలకు చెక్ పెట్టాడు. టీ20 వరల్డ్‌కప్ దృష్ట్యా అతని ఈ ఫామ్ భారత జట్టుకు పెద్ద ఊరటనిచ్చే అంశంగా మారింది. మ్యాచ్ విషయానికి వస్తే భారత్-ఏ జట్టు 38 పరుగుల తేడాతో యూఎస్ఏపై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగుల భారీ స్కోర్ చేసింది. టాప్ ఆర్డర్ బ్యాటర్ జగదీశన్ అద్భుత శతకంతో మెరిశాడు. అతను 55 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 104 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేశాడు. కెప్టెన్ ఆయుష్ బదోని కూడా దూకుడుగా ఆడి కేవలం 26 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో అజేయంగా 60 పరుగులు సాధించాడు. మధ్యలో తిలక్ వర్మ వేగవంతమైన ఇన్నింగ్స్ జట్టుకు మరింత ఊపునిచ్చింది. 239 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూఎస్ఏ జట్టు ప్రారంభంలో కొంత పోరాటం చూపించినప్పటికీ చివరికి భారత బౌలర్ల ముందు నిలవలేకపోయింది. 19.4 ఓవర్లలో 200 పరుగులకు ఆలౌటైంది. యూఎస్ఏ బ్యాటర్లలో ఆండ్రీస్ గాస్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, సంజయ్ కృష్ణమూర్తి 41 పరుగులు చేశాడు. అయితే భారత బౌలింగ్ దాడిని ఎదుర్కోవడంలో వారు విఫలమయ్యారు. భారత్-ఏ బౌలర్లలో రవి బిష్ణోయ్ అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు కీలక వికెట్లు తీసుకున్నాడు. నమన్ ధీర్, ఖలీల్ అహ్మద్ చెరో రెండు వికెట్లు పడగొట్టి జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. మొత్తంగా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమిష్టి ప్రదర్శన కనబరిచిన భారత్-ఏ జట్టు వార్మప్ మ్యాచ్‌లో సత్తా చాటి టీ20 వరల్డ్‌కప్‌కు ముందు మంచి ఆత్మవిశ్వాసాన్ని సంపాదించింది. తిలక్ వర్మ రీ ఎంట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలవడం భారత అభిమానులకు ఉత్సాహాన్ని కలిగించింది.



## టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ జోరు.. పార్ట్ 2, పార్ట్ 3లతో రాబోతున్న భారీ సినిమాలు!

ఒకప్పుడు సినిమా అంటే ఒక పార్ట్‌తో ముగిసిపోయే కథ. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తెలుగు ప్రేక్షకులు ఎక్కువగా వినని "సీక్వెల్" అనే పదం ఇప్పుడు ఇండస్ట్రీలో అత్యంత వినిపిస్తున్న మాటగా మారింది. ఒక హిట్ సినిమా వస్తేడ దానికి రెండో భాగం, మూడో భాగం తీసే ట్రెండ్ వేగంగా పెరుగుతోంది. దర్శకులు, హీరోలు, నిర్మాతలు అందరూ ఇప్పుడు సీక్వెల్స్‌పైనే దృష్టి పెడుతున్నారు. ప్రేక్షకుల్లోనూ అదే ఆసక్తి కనిపిస్తుండటంతో ఇది ఇండస్ట్రీలో ఓ కొత్త ట్రెండ్‌గా మారింది. ఫ్యామిలీ ఎమోషన్‌తో కూడిన క్రైమ్ థ్రిల్లర్‌గా 'దృశ్యం' సిరీస్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వెంకటేష్ నటించిన 'దృశ్యం', 'దృశ్యం 2' రెండూ సూపర్ హిట్ అయ్యాయి. ఇప్పుడు 'దృశ్యం 3' కోసం సిద్ధమవుతున్నారు. మలయాళ వెర్షన్ ఇప్పటికే పూర్తయి విడుదలకు రెడీగా ఉండగా, హిందీ వెర్షన్ షూటింగ్ దశలో ఉంది. రెండో భాగం ముగిసిన దగ్గర నుంచే మూడో భాగం ప్రారంభమవుతుందని సమాచారం. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ ఏడాది రెండు భారీ సీక్వెల్స్‌తో రానున్నాడనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. అవే 'కల్కి 2', 'సలార్ 2'. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్స్‌లో బిజీగా ఉన్న ప్రభాస్‌డ వాటి తర్వాత 'కల్కి 2'ను మొదలు పెట్టి, ఆపై 'సలార్ 2'పై దృష్టి పెట్టనున్నాడని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ నీల్ ఇతర ప్రాజెక్టులు పూర్తి చేసిన తర్వాతే 'సలార్ 2' పట్టాలెక్కే అవకాశం ఉంది.ఎన్టీఆర్ కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన 'దేవర'కు సీక్వెల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'దేవర 2' స్క్రిప్ట్ పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయని, త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని సమాచారం. యంగ్ హీరో తేజ సజ్జ కూడా సీక్వెల్స్ రేసులో ముందంజలో ఉన్నాడు. 'జాంబిరెడ్డి 2', 'జై హనుమాన్', 'మిరాయ్ 2' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. 'జై హనుమాన్'లో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి కీలక పాత్ర పోషించనున్నాడనే వార్త సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది. చిన్న సినిమాల సీక్వెల్స్ కూడా రేసులో ఉన్నాయి. 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ 'జుచీజు రిపీట్' పేరుతో రాబోతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వచ్చిన 'మ్యాడ్' సిరీస్ ఇప్పటికే రెండు భాగాలతో విజయం సాధించగా, ఇప్పుడు 'మ్యాడ్ జూనియర్స్' రూపొందుతోంది. హారర్ థ్రిల్లర్ 'పొలిమేర 3'ను పాన్ ఇండియా స్థాయిలో తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవి మాత్రమే కాకుండా 'పుష్ప 3', 'కార్తికేయ 3', 'టిల్లు క్యూబ్', 'కేజీఎఫ్ 3' వంటి ప్రాజెక్టులు కూడా భవిష్యత్తులో రాబోతున్నాయి. వీటిపై అధికారిక ప్రకటనలు ఆలస్యమవుతున్నాడ ప్రేక్షకుల్లో మాత్రం భారీ ఆసక్తి ఉంది. మొదటి భాగం విజయాన్ని కొనసాగించడం సీక్వెల్‌లకు పెద్ద సవాలే. కథ, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ బ్యాలెన్స్‌గా ఉంటేనే ప్రేక్షకులను ఆకట్టుకోవచ్చు. అయితే ట్రేడ్ వర్గాల అభిప్రాయం ప్రకారండ రాబోయే సీక్వెల్స్ కూడా విజయవంతమైతే టాలీవుడ్‌లో ఈ ట్రెండ్ మరింత వేగంగా విస్తరించే అవకాశముంది.

## ధనుష్ కొత్త సినిమాలో ఇద్దరు హీరోయిన్లు



తమిళ ఇండస్ట్రీలో సీనియర్ హీరోగా గుర్తింపు ఉన్న ధనుష్, వరుస సినిమాలతో దూసుకు వెళ్తున్న సంగతి తెలిసిందే. మంచి కాన్సెప్ట్‌తో ఎప్పుడు ప్రేక్షకులను అలరించే హీరో ధనుష్, ప్రస్తుతం రాజ్ కుమార్ పెరియా సామి దర్శకత్వంలో కొత్త సినిమా చేస్తున్నారు. ఈ సినిమాకు ఇంకా టైటిల్ ఫైనల్ కాలేదు. ఆ 55 అనే వర్కింగ్ టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతోంది. అమరన్ లాంటి సినిమాతో సక్సెస్ అందుకున్న రాజ్ కుమార్, ధనుష్ కోసం అద్భుతమైన కథ సిద్ధం చేశాడట. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ అని ఇప్పటికే ప్రకటించారు. పోస్టర్ రిలీజ్ చేసింది చిత్రం బృందం. అటు మమ్ముట్టి స్పెషల్ రోల్ చేయబోతున్నారట.తమిళ హీరో ధనుష్, శ్రీ లీల కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా ఉన్నట్లు తాజాగా ప్రకటించింది చిత్ర బృందం. సాయి పల్లవిని కూడా ఈ ప్రాజెక్టులో ఇన్వాల్వ్ చేస్తున్నారు. అంటే ఈ మూవీలో ఇద్దరు హీరోయిన్లతో హీరో ధనుష్ స్టెప్పులు వేయనున్నాడు. అయితే ఇందులో సాయి పల్లవి పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుందని టాక్ నడుస్తోంది. గతంలో ఎన్నడు లేని విధంగా ఆమెను చూస్తారట. అందుకే సాయి పల్లవిని ఆ పాత్ర కోసం మాత్రమే దర్శకుడు రాజ్ కుమార్ తీసుకున్నట్లు చెబుతున్నారు. అయితే ఇందులో మెయిన్ హీరోయిన్ సాయి పల్లవి ఉంటుందా? లేక శ్రీలీల ఉంటుందా? అనేది తెలియాల్సి ఉంది. కాగా ఈ సినిమాకు సాయి అభ్యంకర్ సంగీత స్వరాలు అందిస్తున్నారు. 2027లో ఈ సినిమా రిలీజ్ అయ్యే ఛాన్స్ లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా, ఉండర్ బార్ ఫిల్మ్స్, ఆర్ టేక్ స్టూడియోస్ ఆధ్వర్యంలో వస్తోంది.

## ఊహించలేనన్ని ట్విస్టులతో..



చంద్రహాస్ హీరోగా సంపత్ రుద్ర తెరకెక్కించిన చిత్రం 'బరాబర్ ప్రేమిస్తా'. కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘన ముఖర్జీ హీరోయిన్‌గా నటించారు. అర్జున్ మహీ ("ఇష్టంగా" ఫేమ్) ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. ఈ మూవీని ఈ నెల6న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు దర్శకుడు జయంత్ సి పరాన్జీ, జేడీ చక్రవర్తి, ఆది సాయి కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. హీరో చంద్రహాస్ మాట్లాడుతూ,'ధృవన్ చాలా టాలెంటెడ్. ఈ చిత్రం కోసం అద్భుతమైన పాటల్ని అందించాడు. ఈ సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించిన చిన్ని, చందు, వెంకీకి, ఈ ప్రాజెక్ట్ నాకు రావడానికి కారణమైన కెమెరామెన్ శేఖర్‌కి థ్యాంక్స్. ఈ సినిమా ఒక్క సెకన్ కూడా బోర్ కొట్టకుండా ఉంటుంది. లెక్కపెట్టలేనన్ని, ఊహించలేనన్ని ట్విస్ట్‌లతో అద్భుతంగా ఉంటుంది. ప్రారంభం నుంచి చివరి వరకు అలా కూర్చుని చూస్తుండిపోతారు. సంపత్ ఈ మూవీని గొప్పగా తీశారు. నన్ను బాగా చూపించారు' అని అన్నారు. 'ఈ సినిమాతో చంద్రహాస్‌కు మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నాను. ఈ మూవీని చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని ఆది సాయి కుమార్ అన్నారు. జయంత్ సి పరాన్జీ మాట్లాడుతూ,'ఈ టైటిల్‌లోనే యాటిట్యూడ్, కాన్ఫిడెన్స్, పొగరు ఉంది. ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం నాకుంది' అని చెప్పారు. సంపత్ రుద్ర మాట్లాడుతూ, 'నిర్మాత వెంకీ నా క్లాస్ మేట్. అతను లేకపోతే ఈ చిత్రం లేదు. చందు, చిన్ని తరువాత ఈ ప్రాజెక్టులోకి వచ్చారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఇప్పటి వరకు ఇలాంటి ఓ కమర్షియల్ చిత్రం రాలేదు. క్లైమాక్స్ చూసి అందరూ షాక్ అవుతారు. ఆ షాక్ నుంచే థియేటర్ నుంచి బయటకు వస్తారు' అని తెలిపారు. 'నాకు బుజ్జి లాంటి మంచి పాత్రను ఇచ్చిన సంపత్‌కి థ్యాంక్స్. చంద్రహాస్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. ధృవన్ మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది' అని మేఘన ముఖర్జీ చెప్పారు.


## మా పాత్రలు నవ్విస్తాయి, ఏడిపిస్తాయి




సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా నుంచి ట్రైలర్ రానే వచ్చింది. హగ్గులు, ముద్దులతో ఫుల్ రొమాంటిక్‌గా సాగిన ఈ ట్రైలర్ ప్రజెంట్ నెట్టింట సందడి చేస్తుంది. ఇక ఈ ట్రైలర్ ఈవెంట్‌లో హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ.. 'యూవీ క్రియేషన్స్ నా ఫ్యామిలీ లాంటిది. ఈ బ్యానర్ లో వచ్చే ప్రతి సినిమా మాది అనుకుంటాం. డైరెక్టర్ అశ్విన్ చంద్రశేఖర్ చేయబోయే ఎన్నో మంచి చిత్రాల్లో మొదటిదిగా "కపుల్ ఫ్రెండ్లీ" రిలీజ్ కు వస్తోంది. నేను చిన్న గ్యాప్ తీసుకున్న మాట నిజమే. ఈ సారి నేను చూపించబోయే కథ ఇరవై ఏళ్ల పాటు మీకు గుర్తుండిపోవాలి అనుకుని ఈ సినిమా చేశాను. శివ అనే క్యారెక్టర్‌కు ఒక జర్నీ ఉంటుంది. ఆ జర్నీలో మూడు డిఫరెంట్ లుక్స్‌లో కనిపిస్తా. శివ నెల్లూరు నుంచి వచ్చిన అబ్బాయి, మిత్ర చిత్తూరు నుంచి వస్తుంది. వాళ్లు చెన్నైలో కలుస్తారు. చెన్నైలో షూటింగ్ చేయడం బ్యూటిఫుల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. శివ, మిత్ర అనే పాత్రలు మిమ్మల్ని నవ్విస్తాయి, కదిలిస్తాయి. కాస్త ఏడిపిస్తాయి. "కపుల్ ఫ్రెండ్లీ" ఒక జెన్యూన్ ఇంటెన్షన్‌తో హానెస్ట్ గా చేసిన సినిమా. ఇది నా కెరీర్‌లో గుర్తుండిపోయే మూవీ అవుతుంది' అన్నారు. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా నిర్మిస్తుండగా.. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న ఈ చిత్రం రిలీజ్ కానుంది.

## 'ధురంధర్ 2' ఎఫెక్ట్.. వాయిదా దిశగా అడివి శేష్ 'డెకాయిట్'?

టాలీవుడ్ యువ నటుడు అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'డెకాయిట్: ఏ లవ్ స్టోరీ'. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రం తాజాగా వాయిదా పడనుందనే వార్తలు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. వాస్తవానికి ఈ చిత్రాన్ని మార్చి 19న ఉగాది కానుకగా విడుదల చేస్తామని మేకర్స్ గతంలోనే ప్రకటించారు. అయితే అదే సమయంలో బాలీవుడ్ భారీ ప్రాజెక్ట్ రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2'తో పాటు కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న 'టాక్సిక్' చిత్రాలు కూడా విడుదలకు సిద్ధమవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద తీవ్ర పోటీ నెలకొంది. ఈ భారీ చిత్రాల మధ్య థియేటర్ల లభ్యత, కలెక్షన్ల పరంగా ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో చిత్ర యూనిట్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ఈ తాజా పరిణామాల నేపథ్యంలో 'డెకాయిట్' చిత్రాన్ని ఏప్రిల్ 10, 2026కి వాయిదా వేసే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. గతంలో ఈ బాక్సాఫీస్ క్లాష్ గురించి అడివి శేష్ స్పందిస్తూ తమ సినిమా పెద్ద చేపల మధ్య ఒక 'గోల్డ్ ఫిష్' లాంటిదని ధీమా వ్యక్తం చేసినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సోలో రిలీజ్ కోసం వెతకడమే శ్రేయస్కరమని టీమ్ భావిస్తోంది. షానీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ దిగ్గజ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. ఈ సినిమా విడుదల తేదీపై అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.





Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com